జూన్ 4న ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి సంస్మరణ సభ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రముఖ కథా రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి సంస్మరణ సభ జూన్ 4వ తేదీ ఉదయం 9 గంటలకు సి.పి. బ్రౌన్ గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి డా.టి.సురేష్‌బాబు తెలిపారు. అభ్యుదయ రచయితల సంఘం, జిల్లాలోని వివిధ సాహితీ సంస్థలు సాంస్కృతిక సామాజిక సేవా సంస్థలు, సి.పి. బ్రౌన్ గ్రంథాలయ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి అభిమానులు, ఆత్మీయులు, బంధువులు, మిత్రులు, సాహిత్య అభిమానులు, సాహితీవేత్తలు, కవులు, రచయితలు, విద్యార్థులు హాజరై ఆయన జ్ఞాపకాలను స్మరించుకోవడం పాటు ఆత్మీయ నివాళి అందించేందుకు ఈ సభలో పాల్గొనాలని వారు కోరారు.

తేనెటీగల పెంపకం ద్వారా ఎక్కువ లాభాలు: చైర్మన్ డాక్టర్ వరప్రసాద్

విశాలాంధ్ర-పులివెందుల: వ్యవసాయరంగంలో వివిధ పంటల తరహాలోనే తేనెటీగల పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే అవకాశం ఉందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో శనివారం తేనెటీగల పెంపకంపై కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎస్ బేగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. రైతులు తమ పొలాల్లో తేనెటీగల పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిపుణులు డాక్టర్ శిల్పకళ, అభ్యుదయ రైతు మొమ్మెల రాజులు పాల్గొని తేనెటీగల పెంపకంలోని సాంకేతికత అలాగే యాజమాన్యంలో మెలకువలు వివరించారు. భోజన విరామం అనంతరం బాక్సులలో తేనెటీగలను స్వయంగా చూపించి, తేనె ఎలా సేకరించాలో క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో దాదాపు 50 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ ఏడుకొండలు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలమకూరులో బాలికల జూనియర్ కళాశాల

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ ఏడాది నుంచి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నారు. ఎంపీసీ, సీఈసీ గ్రూపులు మాత్రమే అందుబాటులో ఉంటాయి. 8 మంది అనుభవజ్ఞులైన పిజిటి స్టాఫ్‌చే (అధ్యాపక బృందం) బోధన కొనసాగనుంది. ఈ అవకాశం చిలమకూరు పరిసర గ్రామాల విద్యార్థినీలకు ప్రయోజనం చేకూరనుంది. పాఠ్యపుస్తకాలు ఉచితంగా ప్రభుత్వం ద్వారా అందించనున్నారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కోసం బస్ పాస్‌లు జారీ చేయనున్నారు. ప్రత్యేక ల్యాబ్ సౌకర్యం కూడా కల్పించనున్నారు. కాగా చిలమకూరులో ప్రభుత్వ బాలికల ఇంటర్ కళాశాలను గత ఏడాదే మంజూరు చేసినప్పటికీ ఎవరు చేరకపోవడంతో ఈ ఏడాది తిరిగి ప్రారంభించేందుకు కసరత్తుచేస్తున్నారు. ఈ మేరకు జూన్ 12న కళాశాల ప్రారంభమవుతుందని ప్రిన్సిపల్ భాస్కర్ తెలిపారు.

29న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఉపాధిహామి చట్టంలో ప్రభుత్వాలు నూతనంగా తీసుకువచ్చిన పద్ధతులను వ్యతిరేకిస్తూ ఉపాధి కూలీలతో ఈనెల 29వ తేదిన కడప కలెక్టర్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ పిలుపునిచ్చారు. శనివారం మఠంలోని సుందరయ్య భవన్ నందు వ్యకాసా జిల్లా కమిటి సభ్యులు గోవింద్, మండల నాయకురాలు సుబ్బమ్మ, మేరిలతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఉపాధి పనుల్లో కూలీలకు నష్టం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం సమ్మర్ అలవెన్సులు, ఇతర అలవెన్సులు తొలగించిదని, నూతన మాస్టర్ విధానాన్ని తీసుకువచ్చిందని అన్నారు. బడ్జెట్ నందు 25శాతంనిధులు తగ్గించిదని తెలిపారు. ఉపాధిని రక్షించుకునేందుకు, వలసలు నివారించుకోవడం కోసం జరుగుతున్న ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉపాధికూలీలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హరి,నరసింహా, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు: మాంసపు వ్యాపారులకు హెచ్చరిక

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని మాంసం అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేస్తామని పంచాయతీ అధికారులు వ్యాపారులను హెచ్చరించారు. ఈ విషయమై పంచాయతీ అధికారులు మాంసం వ్యాపారులకు తాకీదులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ మాసం, అధిక ధరలు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మటన్ కిలో రూ.650లతో విక్రయించాలని వారు సూచించారు. ఆ మేరకు ప్రతి దుకాణం వద్ద ధరల పట్టిక వేయాలని వారు వ్యాపారులకు వివరించారు. ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా వ్యాపారాలు చేస్తే వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు.

రాజ్యాంగ పదవిని అవమానించడం బాధాకరం

కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ నజీర్‌అహ్మద్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం రాజ్యాంగ పదవిని అవమానించడమే అని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పీఎమ్‌డీ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతి లేకుండా పార్లమెంట్ భవణాన్ని ప్రారంభించాలని ప్రధాని మోడి నిర్ణయించడం అమర్యాదకర చర్య అన్నారు. రాష్ట్రపతి లేకుండా భవన ప్రారంభం రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘించడమే అన్నారు. ఢిల్లి కొత్త పార్లమెంట్ భవన భూమిపూజ కార్యక్రమానికి కూడ అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆహ్వానం లేదని అన్నారు. నేడు ఢిల్లి కొత్త పార్లమెంట్ భవణం గృహప్రవేశ కార్యక్రమానికి కూడ ప్రస్తుత రాష్ట్రపతి అయిన ద్రౌపది ముర్ము గారికి ఎందుకు ఆహ్వానం లేదు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ సమాజం వారు అడుగుతున్నారని, రాష్ట్రపతిని అవమానిస్తూ ఉంటే ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి మోడి ప్రాపకం కోసం ప్రాకులాడటమే అన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.

అంతర్జాతీయ మహిళా ఆరోగ్య, కార్యాచరణ దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ నెల మే 28 వ తేదీన మహిళల ఆరోగ్యం, అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలోని కళాశాల హెల్త్ క్లబ్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యం కార్యాచరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన పద్మినీ కుమార్, పద్మ వెల్నెస్ క్లబ్ కడప వారు మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను, మహిళల హక్కులు, ప్రపంచ వ్యాప్తంగా లైంగిక, పునరుత్పత్తుల ఉల్లంగించబడుతున్న నేపథ్యంలో వివక్ష, హింస నుండి విముక్తి, ఉపశమనం, మహిళ హక్కులను బలోపేతం చేసుకోవాలన్న అవశ్యకత, అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేస్తూ ప్రతి మహిళ వాటి పైన అవగాహన కలిగి ఉండాలని పేర్కోన్నారు. ఈ ప్రోగ్రాం కార్య నిర్వాహక సిబ్బందిని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి, ఆచార్య వి.ఆది నారాయణ రెడ్డి, ప్రోగ్రామ్ కార్య నిర్వాహక సభ్యులు ఏ.ఆనంద్, షర్మిల బాను, మహిళా సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ

విశాలాంధ్ర-కడప రూరల్ : కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి వద్ద జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి, కఠిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ లేఖ రాశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, ఆర్ టివి, స్టూడియో ఎన్ మీడియా ప్రతినిధులను వైసిపి ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరులు లాక్కెళ్ళి హోటల్లో పడేసి తీవ్రంగా కొట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే పత్రిక/మీడియా ప్రతినిధులపై దాడులు అమానుషమన్నారు. ఏపీయూడబ్ల్యూజే నేతలు అడిషనల్ ఎస్పీని కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ దుండగులను పట్టుకోలేదని తక్షణమే ఆసుపత్రి వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలని కోరుతున్నామన్నారు.

ఘనంగా పల్లె పల్లెకూ ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-సిద్దవటం : మాజీ మండలాధ్యక్షులు శ్రీరాములు నాయుడు తనయుడు టీడీపీ మండల యువనాయకుడు రాజా నాయుడు ఆధ్వర్యంలో శనివారం కమ్మపాలెం గ్రామంలో పల్లె పల్లెకూ ఎన్.టి.ఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహానాడులో సందర్బంగా రాజానాయుడు మాట్లాడుతూ పల్లె పల్లెకు ఎన్.టి.ఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం జోహార్ ఎన్.టి.ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అండ్లూరి నాగముని రెడ్డి, రాజంపేట నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు వేలూరి నాగభూషణం నాయుడు, అయ్యప్ప నాయుడు, మురళీ నాయుడు, ఈశ్వరయ్య నాయుడు, మాజీ మండలాధ్యక్షులు సామా శ్రీనివాసులు, కడపాయపల్లి మాజీ సర్పంచ్ ఏరికలయ్య, బోడిసెల శ్రీను, జ్యోతి సుబ్బారెడ్డి, సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సహృదయంతో మెలగాలి

పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు: భగవంతుని తర్వాత అంత గొప్పగా దైవంగా పూజించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది వైద్యులే నని కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి) ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం, అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకే కాకుండా ఇతర ప్రాంతాల వారికి కూడా ఆస్పత్రి నందు వైద్య సేవలు అందించడం సంతోషించే తగ్గ విషయం అన్నారు. గతంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలలో మాకు డాక్టర్ల కొరత ఉంది. కొంత స్టాఫ్ కొరత ఉందని చెప్పేవారన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా పూర్తిస్థాయిలో సిబ్బంది ఉన్నారని, ఆ స్థాయిలోనే ప్రజలకు వైద్య సదుపాయం కల్పించడం చాలా గర్వకారణం అన్నారు. ఆసుపత్రి డెవలప్మెంట్‌కు సంబంధించి ఆసుపత్రి బిల్డింగ్‌తో సహా అన్ని సదుపాయాలతో సకాలంలో పూర్తి చేసి ఆగస్టు చివరి కల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మానవత్వంతో సహృదయంతో వారిని పలకరించి వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. అలాగే హెచ్పిసిఎల్ (హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) విజయవాడ-ధర్మపురి వారి సహకారంతో ఆస్పత్రికి వైద్య పరికరాలు 12 లక్షల, 50 వేల రూపాయలతో ఐసీయూ బెడ్లు, అలాగే వీల్ చైర్లు, ఇన్స్ట్రుమెంట్ ట్రాలీలు, ఈసీజీ పరికరాలు, డెలివరీ బెడ్, ఎల్ఈడి ఓటి లైట్ ను అందించారన్నారు వీటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, జిఎన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, అభివృద్ధి కమిటీ సభ్యుడు ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ సాగర్ కుమారి డాక్టర్ శిరీష, డాక్టర్ షఫీ, ఎంపీడీవో గంగనపల్లి సురేష్ బాబు, సర్పంచ్ సిద్ది గారి వెంకటసుబ్బయ్య, డాక్టర్ హరీష్, డాక్టర్ దినకర్ రెడ్డి, డాక్టర్ కవిత, డాక్టర్ ఖాన్, డాక్టర్ అహ్మద్ ఎంపీటీసీలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బతో జాగ్రత్త సుమా...!

రిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బృంగి ప్రతాప్

విశాలాంధ్ర -కడప : వేసవిలో వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కడప పట్టణానికి చెందిన ప్రముఖ రిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బృంగి ప్రతాప్ తెలిపారు. వేసవికాలంలో ఎండల తీవ్రత వలన వడదెబ్బ తగిలి నీరసపడి పోవడం, ఆరోగ్యం క్షీణించడం, కొంతమంది మృత్యువాత పడడం తెలిసిందే. ఎండ తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి (104.9 డిగ్రీల ఫారన్ హీట్) మెదడు మీద ప్రభావం చూపుతోందని డాక్టర్ వివరించారు. దీనివల్ల మెదడులోని ఉష్ణోగ్రత నియంత్రించే కేంద్రం (హైపో థలామస్) దెబ్బతిని వడదెబ్బకు గురవుతారు. దీనినే హిట్ స్ట్రోక్ లేదా సన్ స్ట్రోక్ (వడదెబ్బ) అని అంటారు. ఇది ప్రమాదకరం ప్రాణాంతకం.

వడదెబ్బ లక్షణాలు

చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితికి వెళ్లడం జరుగుతుంది.

వడదెబ్బ తగలడానికి ముఖ్య కారణాలు

శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తి కావడం, శరీరం ఉష్ణాన్ని కోల్పోవడం, వాతావరణ వేడికి శరీరం ఎక్కువసేపు గురైతే చెమట పట్టి శరీరంలోని లవణాలు (సోడియం క్లోరైడ్) తగ్గిపోవడం లేక శరీరంలో నీటి నిష్పత్తి తగ్గిపోవడం సంభవిస్తుంది. అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రదేశాల్లో ఎక్కువ శ్రమతో కూడిన పనులు చేస్తున్నప్పుడు ప్రతి గంటకు మూడు లేక నాలుగు లీటర్ల నీటిని చెమట రూపంలో మన శరీరం కోల్పోతుంది.

ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు వాడాలి. తెలుపు రంగు పలచటి చేనేత వస్త్రాలను ధరించడం. తలకు టోపీ లేదా రుమాలు వాడడం. వేడిగాలులు తగలకుండా చూసుకోవడం చేయాలి. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆరుబయట అధిక శారీరిక శ్రమంతో కూడిన పని చేయకుండా ఉండడం మంచిది. శీతల పానీయాలు మంచు ముక్కలు తీసుకుంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యం ఏర్పడుతుంది. ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు గ్లాసు మంచినీరు తాగడం వీలైనన్ని సార్లు మంచినీరు తాగాలి. అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. ఎండలో తిరిగే సమయంలో చల్లని నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, చల్లని మంచినీళ్లు తాగడం చేయాలి.

దేశ దౌర్భాగ్యం మోడీ విద్వేష పాలనకు తొమ్మిదేళ్లు

పిసిసి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్వేష పరిపాలనకు 9 ఏళ్లు పూర్తయిందని, ఇది దేశ దౌర్భాగ్యానికి నిదర్శనమని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ పాలనపై ధ్వజమెత్తారు. కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశాన్ని సమూలంగా సర్వనాశనం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల విద్వేష పరిపాలనను కొనసా గించారని ఆరోపించారు. మోడీ పరిపాలనలో దేశ ఆర్థిక సంపద ఆవిరైపోయిందని విమర్శించారు. లక్షల కోట్లలో ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు. దేశంలో ఓవైపు నిరుద్యోగం విలయతాండవం చేస్తుండగా మరోవైపు నియంతృత్వ పరిపాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అధిక ధరలతో బతకలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. మరోవైపు హిందూ, ముస్లిం అంటూ భారతదేశ సమాజాన్ని విడగొట్టి తద్వారా అధికారం నిలబెట్టుకునేందుకు దేశ పౌరులను బలి చేస్తున్నారని ఆరోపించారు. భారతదేశానికి కీర్తి పథకాలు తీసుకొచ్చిన మహిళా యోధులు తమను బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు గురి చేశారని ఆరోపిస్తూ రెండు నెలల నుండి ఢిల్లీలో దీక్షలు చేస్తున్నప్పటికీ, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నిందితుడిపై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మీటి, కుక్కి అనే తెగల మధ్య రిజర్వేషన్ వైశ్యామ్యాలు రాజేసిన బిజెపి ప్రభుత్వం అక్కడ మత ఘర్షణల కు పాల్పడి 54,000 మంది ని నిరాశ్రయులుగా చేసిందన్నారు. రెండు వేల ఇళ్లను తగులు పెట్టారని ఆరోపించారు. అక్కడి 20 చర్చిలను తగులబెట్టి, ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారని ఆరోపించారు. అయినప్పటికీ మణిపూర్ లో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వం నుండి లేకపోవడం దారుణం అన్నారు. ఈ విధంగా ప్రతి రాష్ట్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విద్వేషపు ఎజెండాను అమలు చేస్తూ 9 ఏళ్లలో దేశ సంపదను అదాని,అంబానీలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. మహిళల పట్ల అనేక నేరాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఎంపీలు,ఎమ్మెల్యేలు అనేక రాష్ట్రాల్లో ఉన్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు లేకపోవడం దారుణమన్నారు.మరోవైపు చైనా దేశం భారతదేశం భూభాగాన్ని ఆక్రమిస్తున్నప్పటికీ అబద్దాలు ప్రచారం చేస్తూ దేశ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నిరుద్యోగం అధిక ధరలు,ఆర్థిక దివాలా నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి బిజెపి ప్రభుత్వం దారుణమైన మత ఘర్షణలను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివాసీల నుండి తాము ఎంపిక చేసి, అత్యున్నత పదవి ఇచ్చినట్లు ప్రచారం చేసుకున్న బిజెపి ప్రభుత్వం,కనీసం రాష్ట్రపతికి కొత్త పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.తొమ్మిదేళ్లలో దేశ ప్రజల సంపదతో పాటు దేశ సంపదను కూడా అమ్మి వేయడం దుర్మార్గమన్నారు.ప్రజా సంక్షేమం ఏమీ లేకపోగా అభివృద్ధి కార్యక్రమాలు అసలు లేకపోగా, ముస్లింలను ఊచకోత కోస్తూ వారి ఆస్తులు కొల్లగొడుతూ ఆ నరమేధంపై తమ అధికార దర్పం చాటుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఏడాది పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సైన్యంలో ప్రైవేటు సైన్యాన్ని చూపించడం మోడీకే చెల్లిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ ,ప్రొద్దుటూరు కాంగ్రెస్ నేత ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ పరిధిలో శనివారం భారత తొలి ప్రధాని, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నెహ్రూ స్వాతంత్ర్య పోరాట, జీవిత చరిత్ర తదితర అంశాలను వక్తలు వివరించారు.

జెఎన్‌టియులో

స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో భారత తొలి ప్రధాని, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. వసుంధర నెహ్రూ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధానిగా సుధీర్ఘ కాలంపాటు సేవలందించా రన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం పూర్తిస్థాయి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. నెహ్రూ అందించిన సేవలను ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు.1962 మే 27వ తేదీన నెహ్రూ సర్వస్తులయ్యారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో

స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శనివారం భారత తొలి ప్రధాని, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ నెహ్రూ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పులివెందుల, వేముల మండల అధ్యక్షులు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో...

వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాని, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ 59వ వర్ధంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ధనవంతుల కుటుంబంలో జన్మించినప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం అల్మోరా, అలీఘర్, డెహ్రాడూన్ తదితర జైళ్లలో దుర్బర జీవితం గడిపారన్నారు. దేశ తొలి ప్రధానిగా 17సంవత్సరాల పాటు దేశాన్ని పరిపాలించిన గొప్ప పరిపాలనాధ్యక్షుడు నెహ్రూ అని కొనియాదారు. స్వాతంత్ర్యం వచ్చే నాటికి వ్యవసాయం పారిశ్రామికం, విద్యవైద్యం, విద్యుత్, రవాణా వంటి రంగాలు ఎంతో వెనుకబడి ఉన్నాయన్నారు. పంచవర్ష ప్రణాళిక ప్రదాతగా నెహ్రూను అయన అభివర్ణించారు.సాగునీటి ప్రాజెక్టులను, కర్మాగారాలను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించిన దార్శనికుడు నెహ్రూ అని కీర్తించారు.

కందూకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి

స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టరు తులసిరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ కందుకూరు వీరేశలింగం పంతులు 104వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేశలింగం పంతుల జీవిత విశేషాలు తదితర అంశాలను తులసిరెడ్డి వివరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, శివ, బాలం సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలోగాలివాన బీభత్సం

విశాలాంధ్ర - కమలాపురం : శనివారం సాయంత్రం కమలా పురంలో గాలివాన బీభత్సం సృష్టించాయి. సాయంత్రం నాలుగు గంటలకు ఒక్కసారిగా గాలివాన రావడంతో ఆటో ప్రయాణికులు ద్విచక్ర వాహన ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తూర్పు గండ్లూరు కాలనీలో కరెంటు స్తంభాలు గాలి బీభస్థానికి నేలకొరిగాయి. దింతో నగర పంచాయతీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం పోలీస్ లైన్ తదితర ప్రాంతాలలో భారీ వృక్షాలు గాలి బీభత్సానికి నేలకొరిగాయి.దీంతో ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఒక్కసారిగా వచ్చిన గాలివానకు జనజీవనం స్తంభించిపోయింది. అక్కడక్కడ పిడుగులు పడతాయని బిక్కుబిక్కు మంటూ జనం భయభ్రాంతులకు గురి అయ్యారు.

సీజ్ చేసిన వాహనాల వేలంపాట

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను వైఎస్ఆర్ జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ముందు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు సెబ్ సీఐ రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలియచేశారు. ఆయన మాట్లాడుతూ వాహనాలు కావాల్సిన ఔత్సాహికులు ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొని వాహనాలు దక్కించుకోవచ్చున్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ప్రభుత్వం నిబంధనల మేరకు, తమ ఆధార్ కార్డు, ధరావతు పైకం స్టేషన్ యందు అదే రోజు సోమవారం చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ వేలం పాటలో అనంతపురం డిప్యూటీ కమీషనర్ ఉత్తర్వుల మేరకు మొత్తం (07) వాహనాలు ఒక ఆటో, రెండు స్కూటర్లు, ఒక మెపెడ్, 4మోటారు సైకిళ్లు వేలం వేస్తున్నట్లు రామాంజనేయులు వెల్లడించారు.

మహానాడుకు తరలిన తెలుగుతమ్ముళ్లు

విశాలాంధ్ర -వేంపల్లె: రాజమండ్రిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరుగుతున్న మహానాడు కార్యక్రమం, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు వేంపల్లె నుంచి తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. మహానాడు ప్రాంగణంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు లింగారెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల.పార్థసారధి రెడ్డి, ప్రొద్దుటూరు మైనారిటీ నాయకులు ముక్తియార్‌లతో కలిసి వారందరూ వెళ్లారు. మహానాడుకు తరలివెళ్లిన వారి జిల్లా అగ్రనాయకులతో పాటు రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్,తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్బీఆర్, బాలస్వామి రెడ్డి, దొంతు. సుబ్బారావు, కృష్ణా రెడ్డి, వెంకటస్వామి అయ్యవారి పల్లి. శ్రీను, మనోహర్, గోటూరు.నాగభూషణం,కుప్పాలపల్లి ఉన్నారు.

త్రిబులార్ సెంటరు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో త్రిబులార్ సెంటరును శనివారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పులివెందుల పట్టణంలోని ప్రజలందరూ ఇంట్లో పనికిరాకుండా ఉండే దుస్తులు, పుస్తకాలు, పాదరక్షలు తదితర వస్తువులు ఏమైనా ఉన్నట్లయితే వాటిని త్రిబులార్ సెంటర్ లో అందజేయాల్సి ఉందన్నారు. వాటిని లేని వారికి ఇచ్చి మరల వాడుకొనే విధంగా ఒక సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళిధర్,సచివాలయ సిబ్బంది, ఎస్‌హెచ్‌జి మహిళలందరు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

వివాహాలకు అనుమతులు మంజూరు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం చిన్నకుడాల వద్ద టీటీడీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపంలో వివాహాలు జరిపించుకునేందుకు అనుమతులు మంజూరైనట్లు వైసీపీ మండల కన్వీనరు సుబ్బారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడ అన్ని వసతులతో కూడిన కల్యాణం మండపం నిర్మించారన్నారు. వివాహాలను జరిపించుకోవాలనుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, అందుకు వివాహాలకు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు కోసం 8897027324 అను నంబరుకు సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

కుక్కల దాడిలో దుప్పులు మృతి

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలం ఎస్. రాజంపేట ఎస్సీ కాలనీ శివారులో రిజర్వ్ ఫారెస్ట్ సమీపంలోని శివారెడ్డి పొలం వద్ద రోసుకుక్కల దాడిలో 4 పొడదుప్పులు మృతి చెందినట్లు సిద్దవటం అటవీక్షేత్రాదికారి ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ శనివారం తెల్లవారుఝామున పొడదుప్పులను రోసుకుక్కల మంద తరుముకుంటూ వచ్చి దాడి చేయడంతో ఒక ఆడ జింక దాని మూడు పిల్లలు తీవ్ర గాయాలతో మృతి చెందాయన్నారు. విషయం తెలియడంతో సిబ్బందితో కలిసి సంఘటనాస్థలికి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం మృతి చెందిన పొడదుప్పులను సిద్దవటం అటవీశాఖ కార్యాలయానికి తరలించామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సిద్దవటం పశు వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించామన్నారు. అనంతరం సాహెబ్ బావి బేస్ క్యాంపు వద్ద ఖననం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీటు అధికారి రాజశేఖర్ రెడ్డి, ఏబీఓ హైమావతి, అటవీ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారం

అఖిల భారత మానవ హక్కుల సంఘం సభ్యులు



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ప్రజలు సమస్యలు ఏవైనా సరే నిర్భయంగా మా దృష్టికి తీసుకురా వాలని ఆల్ ఇండియా హ్యామన్ రైట్స్ సభ్యులు ఎస్ గంగన్న అన్నారు. ముత్యాల ప్రసాద్ రావు, ఫణిరావు, ఎం శ్రీనివాసులు, జి. శ్రీనివాసులు ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలు ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు పోలీస్ సమస్యలు ఏవైనా సరే మన దృష్టికి తీసుకొస్తే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించే దిశగా పనిచేస్తామని ప్రజలందరికీ తెలియజేస్తున్నాం అన్నారు. ఆల్ ఇండియా హ్యామన్ రైట్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ దువా ఆధ్వర్యంలో యాక్టివ్ నెంబర్ గంగన్న, సభ్యులమైన మా దృష్టికి ఏ సమస్య అయినా తీసుకొచ్చిన ఎడలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిస్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ ఆక్టివ్ నెంబర్ ఎస్ గంగన్న, ముత్యాల ప్రసాద్ రావు, జి శ్రీనివాసులు, పుల్లూరు ఖాజావలి, ఎం శ్రీనివాసులు, పి.ఫణి రావు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద శనివారం కడప పద్మప్రియ స్టూడియోస్ అధినేత కారపురెడ్డి చంద్రారెడ్డి అమ్మ కీర్తిశేషులు కారపురెడ్డి జయమ్మ జ్ఞాపకార్థం భోజనాలు ఏర్పాటు చేశారు. రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో నిరంతరం ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద పేద ప్రజలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని శనివారం కడప పద్మప్రియ స్టూడెంట్స్ యజమాని చంద్రారెడ్డి అమ్మ జయమ్మ జ్ఞాపకార్థం పోరుమామిళ్లలో అన్నదానం ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ఫోటో స్టూడియో యూనియన్ ప్రతినిధులు ప్రగతి శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజురావు, మురళి తదితరులు పాల్గొని పేద ప్రజలకు భోజనాలు వడ్డించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు వేడుకలు కానీ తల్లిదండ్రుల జ్ఞాపకార్థాలను పురస్కరించుకొని పేద ప్రజలకు ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద అన్నదానం కార్యక్రమం చేసేందుకు సహకరించాలని చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

సేవా భావంతో పనిచేస్తేనే వాలంటీర్లకు పురస్కారాలు
ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - చెన్నూరు : సేవా భావంతో పనిచేసినప్పుడే గౌరవమైన పురస్కారాలు అందుతాయని గ్రామ వాలంటీర్లకు గౌరవపూర్వకమైన పురస్కారాలు అందించడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో (పార్కు నందు) ఏర్పాటుచేసిన వాలంటీర్లకు- సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సేవా దృక్పథంతో వాలంటీర్లు పనిచేయడం అదేవిధంగా ఎక్కడైతే వాలంటీర్ వ్యవస్థ బాగుంటుందో అక్కడ ఆ ప్రాంతం బాగుంటుందని, అలాగే 187 మంది వాలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలతో ఆయన సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), ఎంపీడీవో గంగనపల్లె సురేష్ బాబు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జిఎన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, సర్పంచ్ సిద్ధిగారి వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జయభారత్ రెడ్డి, తుంగ చంద్ర యాదవ్, దుంప నాగిరెడ్డి, యువ నాయకులు కేశవరెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా రాజోలి వీరారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు నందు రాష్ట్ర పరిశ్రమల శాఖ సలహాదారుడు రాజోలు వీరారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఆయన అభిమానులు నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని గణేష్ పురం వద్ద గడికోట చెన్నారెడ్డి ఆధ్వర్యంలో రాజోలి వీరారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజోలి వీరారెడ్డికి ఆయన అభిమానులు జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజోలి వీరారెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించాడు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడికోట యుగంధర్ రెడ్డి, కాల్వ మురళీధర్ రెడ్డి, గుర్రంపాటి వెంకటసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, వాసు, కేశవరెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీకి రూ.2కోట్లతో నీటిసరఫరా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని జగనన్న లేఅవుట్ కాలనీలో నిర్మితమవుతున్న నివాస గృహాలకు సంబందించి రూ.2కోట్ల వ్యయంతో నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ నిధులను అమృత్ 2.0 కింద ఖర్చు చేయనున్నారు. పైపులైన్ల ఏర్పాటు, ఓవర్‌హెడ్ ట్యాంకు, సంపు నిర్మాణం పనులకు సంబందించి క్షేత్రస్థాయి పరిశీలన పిదప నివేదికలు రూపొందించి సంబందిత ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. అనంతరం అనుమతులు మంజూరుకాగానే పనులు ప్రారంభమవుతాయి. ఇక్కడి జగనన్న కాలనీలో టిడ్కో గృహాలు 1584 ఉండగా మరో వెయ్యి మందికి పైగా పక్కా గృహాలు నిర్మించుకుంటున్న సంగతి తెలిసిందే. వీరందరికీ అమృత్ 2.0 ద్వారా నీటి సౌకర్యం కల్పించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించనున్నారు.

మహిళాభివృద్దే వీరేశలింగానికి నిజమైన నివాళి:జెవివి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మహిళాభివృద్ధి, మహిళా సాధికారతలే కందుకూరి వీరేశలింగంకు నిజమైన నివాళి అని అడిషనల్ రేంజ్ ఆఫీసర్(ఏఆర్ఓ) హేమాంజలి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం కందూకూరి వీరశలింగం వర్ధంతి కార్యక్రమాన్ని సమత నాయకులు అక్షయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏఆర్ఓ హేమాంజలి మాట్లాడుతూ బాల్య వివాహాల రద్దుకోసం ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త వీరశలింగం అన్నారు. సామాజిర దురాచార నిర్మూళన కోసం, మూడనమ్మకాల నిర్మూళన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి వీరేశలింగం అన్నారు. ప్రముఖ రచయిత జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ కందుకూరి జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అని, నవయుగ వైతాళికుడు అని పేర్కొన్నారు. బాల్యవివాహాలను జరగనీయకుండా ఆపేసి వితంతు వివాహాలను మొట్టమొదటిగా జరిపించిన వ్యక్తి కందుకూరి అన్నారు. ఈ కార్యక్రమంలో జిరాఫీ చెస్ గంగాధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, గౌరవ సలహాదారు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, కోఆర్డినేటర్స్ అక్షయ, హాసిని, యోచిత తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగురోళ్ల పల్లె గ్రామంలో వెలసి ఉన్న వేళాంగణిమాత ఉత్సవములు రెండు రోజులు వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా రెండవ రోజు వృశభరాజముల బండలాగుడు పోటీలను ఎంపీపీ వీరనారాయణ రెడ్డి ప్రారంభించారు. బండలాగు పోటీలు,(కంటు)లాగుడు పోటీలు మొదటి బహుమతి నీరుగట్టు సుధాకర్-రూ.5016, రెండో బహుమతి దాతలు ఎర్రంపల్లి దేవదాసు(సీపీఐ)-రూ.3016, 3వ బహుమతి ఎర్రంపల్లి నోను-రూ.2016, వేలంగిణిమాత ఊరేగింపు కార్యక్రమం మైదుకూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ భర్త మన్యం శంకర్‌రెడ్డి మధ్యాహ్నం దప్పు వాయిద్యాలతో పోటీలలో బహుమతి రూ.3016, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో 2వ బహుమతి-2016 మల్లెపల్లె సర్పంచ్ భర్త నారాయణ యాదవ్, సీనియర్ విభాగం వృషభరాములచే బండలాగుడు పోటీలలో ప్రథమ బహుమతి దాతలు బి.మఠం జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందారెడ్డి-రూ.7016, 2వ బహుమతి ఎంపీపీ వీరనారాయణ రెడ్డి-5016, 3వ బహుమతి బసిరెడ్డి పుల్లారెడ్డి కుమారుడు దుగ్గిరెడ్డి(ఉప సర్పంచ్) శేశారెడ్డి బ్రదర్స్0-4016, 4వ బహుమతి సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి-3016, 5వ బహుమతి ఎర్రంపల్లి జీవమ్మ ఏసోబు వారి జ్ఞాపకార్థంతో అందచేశారు. శనివారం రాత్రికి నక్షత్ర అకాడమి పాటకచ్చేరి దాతలు టీటీడీ మాజీ చైర్మెన్ పుట్టా సుధాకర్‌యాదవ్ సహకారంతో రూ.1లక్ష అందచేశారు.

ప్రభుత్వ సేవకులుగా వాలంటీర్లు గుర్తింపు :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాలలో వాలంటీర్‌లుగా పనిచేస్తున్న 180మంది వారి సేవలను గుర్తించి ప్రభుత్వం సేవా కార్యక్రమాలలో తన వంతు కృషి చేస్తున్న వాలంటీర్లను ప్రభుత్వ సేవకులుగా గుర్తింపుఇస్తుందని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి హాజరైయ్యారు. మండలంలోని 14సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లకు సన్మాన సభను స్థానిక యోగి వేమారెడ్డి అన్నదాన సత్రంలో నిర్వహించారు. సమావేశానికి అధ్యక్ష వహించిన మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి అధ్యక్ష వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం జన్మభూమి కమిటీ ద్వారా వారు చెప్పిన వారికి మాత్రమే పథకాలు వచ్చేవని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే కులమతాలకు, పార్టీలకు అతీతంగ వాలంటీర్‌లను నియమించి మైదుకూరు నియోజికవర్గంలోని 5మండలాలలో 1500మందిని వాలంటీర్లుగా నియమించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మఠం వైకాపా అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, సోమిరెడ్డిపల్లె సహకార బ్యాంక్ చైర్మెన్ సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ భర్త మణ్యం శంకర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, సర్పంచ్ రామయ్యతో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజోలు వీరారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సృష్టి ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపక అద్యక్షులు, ప్రభుత్వ సలహాదారు రాజోలు వీరారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కడప నగర శివారులోని సృష్టి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, అభిమానుల మద్య బారి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రులు నాకు జన్మనిస్తే కళాశాల పునర్జన్మ నిచ్చిందనీ, మీ అందరి ప్రేమ అభిమానాలు ఆజన్మాంతం గుర్తు వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి. సురేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీలను అమలు చేయాలి
కేంద్ర విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించాలి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర-కడప రూరల్ : అఖిలభారత విద్యార్థి శిక్షణా తరగతులకు మూడవరోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలను నయవంచనకు గురి చేస్తున్నారని అందులో భాగంగానే విభజన హామీల లో భాగంగా ఉన్నటువంటి కడపకు సంబంధించిన ఉక్కు పరిశ్రమను మరియు కేంద్ర విశ్వవిద్యాలయాల సంబంధించిన నిధులు అరకొర కేటాయిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విభజన హామీలను సాధించడం కోసం విద్యార్థులు నడుం బిగించి పోరాటాలకు సిద్ధం కావాలని విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ యూనివర్సిటీలకు నిధులు కేటాయించకుండా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకుండా పాఠశాలలను మూసివేస్తూ ఉన్న జగన్ సర్కార్‌కి బుద్ధి చెప్పే విధంగా ఒక పోరాటాల రూపకల్పన ఉండాలని లేకపోతే జగన్ ఎంత పాలనలో విద్యారంగం కార్పొరేట్ కంపెనీలకు కాషాయీకరణకు దరాదత్తం చేసే విధంగా ఉందని ఆవేదన చెందారు. కేంద్రం ప్రభుత్వం నిధులు ఇవ్వకున్నా జగన్మోహన్ రెడ్డి సాధిస్తామని చెప్పి సాకులతో తప్పించుకు తిరుగుతున్నాడు తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని అన్నారు. పైగా ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఇప్పటివరకు ఖాళీగా ఉన్న రెండు లక్షల 35 వేల పోస్టులను భర్తీ చేయడంలో విఫలమయ్యారు. అయినా కూడా మళ్లీ అధికారంలోకి రావాలంటున్నారని ఎద్దేవా చేశారు. విద్యారంగానికి కావలసినటువంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం కేటారే కమిషన్ సిఫారసు ప్రకారం ఆరు పర్సెంట్ నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.8 మాత్రమే కేటాయించడం ప్రభుత్వాలకు ఎంత చిత్తశుద్ధి విద్యారంగంపై ఉందో అర్థమవుతుందని అందువల్ల రాష్ట్రంలో కేజీ నుండి పీజీ వరకు అమ్మబడే విద్యా దీవెన,వసతి దీవెన, పేర్లతో నగదు బదిలీ పథకం పెట్టి విద్యార్థులను యువకులను రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ పాలకుల పాలసీలు తయారు చేస్తున్నారని యూనివర్సిటీలను పాలకుల పార్టీ కార్యాలయాలుగా మార్చుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే శివారెడ్డి, జిల్లా కార్యదర్శి గుజ్జల వలరాజు, బండి చలపతి, పవన్ కుమార్, ఉదయ్, ఎస్ఎఫ్ కడప నగర అధ్యక్ష కార్యదర్శులు కే శివశంకర్, బత్తల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వారధులు వాలంటీర్లు: రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించే సంక్షేమ వారధులు వాలంటీర్లు అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి కొనిఆడారు. శనివారం మున్సిపల్ సమావేశ భవణంలో వాలంటీర్లకు పురస్కార సభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందిస్తూ సేవ చేయడం ఎంతో గొప్ప విశయం అన్నారు. వాలంటీరు ఉండబడిన 50లేదా 60ఇళ్లకు తిరిగి వారి బాగోగులు అడిగి తెలుసుకొని ఎవరెవరికి ఏఏ పథకాలు వర్తిస్తాయో వివరించి వారికి అందించడంలో వాలంటీరు పాత్ర ఎంతో గర్వకారణం అని, వారు చేస్తున్న సేవలు ఎంతో సంతృప్తినిస్తున్నాయని అన్నారు. వాలంటీరుగా విధులు నిర్వహిస్తున్నప్పుడు సమాజంలో గౌరవం మానవ సంబంధాలు మెరుగుపరుచుకోవడం ఇంత మందికి ప్రభుత్వ పథకాలు అందించి మేలు చేస్తున్నామన్న సంతోషం కలవడం గమనార్హం అన్నారు. వారు చేస్తున్న సేవలను గుర్తించి సేవామిత్ర, సేవావజ్ర పురస్కారాలు అందుకున్నారనితెలిపారు. మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, కౌన్సిలర్లు మరియు వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

మహానాడు వేడుకలో పాల్గొనడానికి వెళ్తున్న పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : రాజమండ్రిలో అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు వేడుకలలో పాల్గొనటానికి రాజమండ్రి విమానాశ్రయం చేరుకొన్న మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఈ సందర్భంగా ఘన స్వాగతం పలికిన మైదుకూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు.

గ్రంధాలయంలో నృత్య పోటీలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మే నెల 8వ తేదీ నుండి పోరుమామిళ్ల గ్రంథాలయంలో ఆఫ్రిది ఆధ్వర్యంలో జరుగుచున్న సమ్మర్ క్యాంపులో గత రెండు రోజులుగా విద్యార్థులకు పుస్తకపఠనంతో పాటు నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్య వర్గ సభ్యులు గఫ్ఫార్, ఖాసీమ్ వల్లి, దాదాపీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులోవిద్యార్థులు వినోదం తో పాటు విజ్ఞానాన్ని పొందుతున్నారు. విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు పుస్తక పఠనం తో పాటు పాటలు, కథలు, పేపర్ క్రాఫ్ట్, నృత్యము తదితర అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హుస్సేన్ బహుమతులు అందజేస్తారని వారు తెలిపారు. విజేతలతో పాటు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందరుజేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు ప్రసాద్ రెడ్డి, నజిరూన్, నసిమూన్,మోక్షిత, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు:డిఎస్పీ

విశాలాంధ్ర - పులివెందుల: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పులివెందుల డిఎస్పి వినోద్ కుమార్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ లో జూదం, క్రికెట్ బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఎస్పి వినోద్ కుమార్, సిఐ రాజు, ఎస్ ఐ హుస్సేన్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పులివెందులలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్, జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామ బహిష్కరణ ఉంటుందని హెచ్చరించారు. ఇటీవల పులివెందుల పట్టణంలో వరుస సంఘటనల నేపథ్యంలో పోలీసులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.. ఇకనుంచి అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడకుండా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. పులివెందులలో ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఉంటుందని తెలిపారు.

మహానాడుకు బయలుదేరిన తెలుగుతమ్ముళ్లు



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం నుంచి తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మహానాడు, ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు పార్టీ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట మండలం నుంచి రాజంపేట టీడీపీ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు రాజమండ్రికి తరలివెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీరామారావు శతజయంతి ఉత్సవాలతో పాటు మహా నాడు కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీసీఆర్ ఆధ్వర్యంలో తరలివెళుతున్నామన్నారు. జన సంద్రం చూస్తుంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ విజయం సాధిస్తుందన్నారు. రాజంపేట ఎమ్మెల్యేగా చెంగల్‌రా యుడుని రాజంపేట పార్లమెంట్ నుంచి గంటా నరహరి విజయం సాధిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, సీనియర్ నాయకులు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నామాల వెంకట య్య, బీసీ నాయకులు మౌలా, బీపీ రమణ, కొత్తపల్లె అయ్యవారయ్య, మాధవరం ప్రసాద్, బుర్రు శ్రీను, ఆలూరి వెంకటసుబ్బయ్య, బాలకృష్ణ, పెద్ద ఎత్తున తెలుగుతమ్ముళ్లు పాల్గొన్నారు.

కారణజన్ముడు అన్న ఎన్టీఆర్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : యుగపురుషుడు, కారణజన్ముడు అన్న ఎన్టీఆర్ అని మంటపంపల్లి తెలుగుదేశం నాయకుడు ఉన్నం కిరణ్ స్వామి అన్నారు. ఎన్టీఆర్ నూరవ జయంతి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం జయంతికి, వర్ధంతికి పరిమితమైన నాయకుడు కాదన్నారు. రెండింటికి మధ్య ఘనమైన చరిత్ర ఉందన్నారు. నేడు రాజకీయాల్లో ఉన్నవాళ్ళు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చేవాళ్ళు అయన నుంచి అలవర్చుకోవలసిన విషయాలు పట్టుదల, ధైర్యం, నిజాయతి, క్రమశిక్షణ ఇవి ఉంటె రాజకీయాల్లో రాణించడం పెద్దకష్టం కాదని కిరణ్ స్వామి అన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని చాలామంది అంటున్నారు. ప్రజలు అంతకుమించిన గౌరవం ఆయనకు ఇచ్చారన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చినా, ఇవ్వకున్నా అయన ప్రజలగుండెల్లో "మెరిసే రత్నం" అని కిరణ్ స్వామి అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రములో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చినప్పుడే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని అయన అన్నారు. ఇందుకోసం నాయకులు,కార్యకర్తలు అందరం శక్తివంఛన లేకుండా పోరాడతామన్నారు. ఇకపోతే ఎన్టీఆర్ లాగా క్రమశిక్షణ, నిజాయితీ, పట్టుదల ఉన్న నాయకుడు బత్యాల చెంగల్రాయుడు అని కిరణ్ స్వామి అన్నారు. ప్రజలకు సమస్య వస్తే ఎంతదూరం అయినా వెళ్లి పోరాడేతత్వం ఆయనది అన్నారు. 2019 మే 24 వ తేదీ నుండి ఈరోజు వరకు రాజంపేటలో వైసీపీ ప్రభుత్వం మీద ఒక్కరోజు కూడా విశ్రాంతి లేకుండా పోరాడుతున్న నాయకుడు బత్యాల అని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాజంపేట ఎమ్మెల్యే గా బత్యాల చెంగల్రాయుడుని, ఎంపీగా మంచి వ్యక్తి, నిజాయితీపరుడు, సౌమ్యుడు గంటా నరహరిని అఖండ మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కిరణ్ స్వామి అన్నారు.

మహానాడులో లక్ష్మి రెడ్డి కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుగుతున్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు శనివారం రాజమహేంద్రవరంలో టిడిపి సీనియర్ నాయకులు అలంకాన్పల్లి లక్ష్మిరెడ్డి మన్మోహన్ రెడ్డి జయరాం రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ లను రాష్ట్ర నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తెలుగుదేశం పార్టీకి నూతన ఉత్తేజం తీసుకొచ్చే విధంగా నిర్వహించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న ఎంతోమంది సీనియర్ నాయకులు హాజరై నట్లు తెలిపారు చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలని కోరిక ప్రతి కార్యకర్తలో నూతన ఉత్తేజం ఉప్పొంగినట్లు కనపడుతుందని తెలిపారు.

చరిత్రకు సజీవ సాక్షాలు ఈ నాణెములు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయం కడప నందు నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిభిరంలో 20 వ రోజున దేశీయ, విదేశీ నాణేముల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శను వైయస్ఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ యల్ ఉషారాణి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ప్రపంచ దేశాల నాణెములు,నోట్లు వివిధ రాజుల కాలం నాటి పురాతన నాణెములు ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. క్రీస్తు పూర్వం నుండి క్రీస్తు శకం వరకు వినియోగంలోని నాణెములతో పాటు ఇండో గ్రీకులు, ఇండో ససానియన్ కోటి లింగాల నాణెములు, శాతవాహనుల, ఇక్ష్వాకులు మొదలగు నాణెములు ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నాణెములు చరిత్రకు ఆనవాళ్ళు, భవిషత్తు తరాలకు ఏంతో ఉపయోగకరం అని ఇలాంటి అన్ని శాఖా గ్రంథాలయాల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలనీ రాయలసీమ నాణేముల సేకరణ సంఘంను ఉషారాణి తెలిపారు. అనంతరం వేసవి శిభిరంలోని విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడడం జరిగినది. వేసవి శిభిరంలో ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలపైన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో రాయలసీమ నాణేముల సేకరణ సంఘం సభ్యులు రంగనాథ, కార్యదర్శి అమీరుద్దీన్ , జనవిజ్ఞాన వేదిక దేవదత్తం, రంగనాయకులు, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్ సురేష్, జేమ్స్, సుబ్రహ్మణ్యం, సిబ్బంది శ్రీనివాసులు, హరికృష్ణ, నాగలక్ష్మి, సుబ్బమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర- పులివెందుల: స్థానిక గ్రంధాలయంలో విద్యార్థులకు శనివారం స్వీట్లు పంపిణీ చేశారు. గ్రంథాలయ అధికారి కృష్ణ కిశోర్‌రెడ్డి, జయలక్ష్మిల పెళ్లిరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యదావిధిగా విద్యార్థులకు పుస్తక పఠనం, చిత్రలేఖనం తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిబాబు, శంకర్ నాయక్, పాఠకులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలోని గండిక్షేత్రంలో నిర్వహించే శాశ్వత నిత్య అన్నదాన పథకానికి. వేముల మండలం చాగలేరు వాస్తవ్యులు యర్రం రెడ్డి ఈశ్వర రెడ్డి సతీమణి లలితమ్మ (ఇఓ గారి అక్క, బావ) వీరి కుమారుడు రాజేశ్వర రెడ్డి, కోడలు హైమావతిలు శనివారం రూ. 1,00,116 రూపాయలు విరాళంలి ఇచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలియజేశారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక దర్శనం చేయించి, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు అయన వెల్లడించారు.

మహానాడుకు తరలి వెళ్లిన మండల నేతలు

విశాలాంధ్ర - మైలవరం : తెలుగుదేశం పార్టీ ప్రతి సంవత్సరము అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడుకు మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ రాజారెడ్డి మరియు దొమ్మనంద్యాల యూనిట్ ఇంచార్జ్ మహబూబ్ బాషా కొమ్మర్ల పాల్గొన్నరని రాజారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాజా రెడ్డి మాట్లాడుతు మండలంలోని పలు సమస్యలను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా అధికారంలోకి రాగానే సమస్యలను పరిస్కారం చేస్తామని అధినేత హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

సచివాలయాల తనిఖీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని 2, 4, 5 సచివాలయాలను శనివారం హ్యూమన్ రైట్స్ కార్యదర్శి కరుణాకర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని రికార్డులను, మూమెంట్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, మేనేజర్ పుల్లయ్య, ఆర్ఓ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణ పనుల పరిశీలన

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల పట్టణంలో నిర్మాణదశలో ఉన్న సుందరీకరణ పనులను శనివారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంచినీటి సరఫరా విషయమై వారు చర్చించారు. అనంతరం పట్టణము నందు జరుగుతున్న మోడల్ టౌన్ లో బాగంగా పులివెందుల పట్టణ సుందరీకరణ పనులను పరిశీలించారు. సుందరీకరణ పనులను నిర్ణీత సమయం లో పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ డి ఈ సుభాష్ చంద్రబోస్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్, అసిస్టంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై విచారణ

విశాలాంధ్ర- లింగాల: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలల్లో అవినీతి జరుగుతోందని లింగాల మండలం లోపట్నూతల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడంతో దీనిపై విచారణ చేపట్టేందుకు శనివారం గృహనిర్మాణశాఖ పీడీ కృష్ణయ్య వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు నేపథ్యంలో తాము విచారణ చేపట్టామన్నారు. అనర్హులకు పక్కాగృహాలు, పింఛన్లు తదితర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అంశంపై విచారించామన్నారు. విచారణ అనంతరం నివేదికను జిల్లా కలెక్టరుకు సమర్పిస్తామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ రమణారెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహశీల్దార్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ప్రతి ఒక్కరు తమకు చేతనైనంత సహాయం అందించాలని ఆయన కోరారు. ప్రతి శనివారం అన్నదానం చేస్తున్న చల్లా రాజగోపాల్‌ను పలువురు అభినందించారు.

అందుబాటులోకి ఆక్సిజన్ ప్లాంట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు సయ్యద్ కుదరబుతుల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కోమోన్ ఎయిర్ ఆక్సిజన్ సిలిండర్స్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, మేయర్ కే.సురేష్ బాబు, స్థానిక కార్పొరేటర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నేటి హాస్పిటల్స్ రంగంలోని, ఇండస్ట్రియల్ రంగంలో ఆక్సిజన్ ఆవశ్యకత ఎంతగానో ఉందని అలాంటి గ్యాస్ ఫ్యాక్టరీని కడపలో ప్రారంభించడం చాలా సంతోశించ దగ్గ విషయమన్నారు. ఆలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ఈ గ్యాస్ ఫ్యాక్టరీ ఉపయోగపడుతుందన్నారు. ఇంతటి గొప్ప పరిశ్రమను ఇక్కడ ప్రారంభించినందుకు సయ్యద్ కుదరబుతుల్లా మిత్ర బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వేరే హౌస్ కార్పొరేషన్ చైర్మన్ కరిముల్లా, డిప్యూటి మేయర్ నిత్యానందరెడ్డి, షఫీ, యునస్, స్థానిక కార్పొరేటర్ వీరారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

గడప గడపలో శ్రీకాంత్ రెడ్డికి జన నీరాజనం

విశాలాంధ్ర - రామాపురం : ప్రతి ఇంటా ఘన స్వాగతం.. ఆత్మీయ ఆదరణ.. ఆప్యాయతతో కూడిన పలకరింపులతో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం రాయచోటి నియోజకవర్గంలో వేడుకగా కొనసాగుతోంది. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిరాకతో చిట్లూరు గ్రామంలోని ఊరూరా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్త స్థాయిలో తమ గడప వద్దకే చేరవేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండు మనసుతో ఆశీర్వదించింది.పింఛన్ల నుంచి ఫీజుల దాకా.. ఇళ్ల పట్టాల నుంచి అమ్మ ఒడి వరకు నాలుగేళ్లలోనే 99 శాతం హామీలను నెరవేర్చి ప్రజల చెంతకు చేరుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. చిట్లూరు గ్రామంలో సంక్షేమ పథకాల జోరు కొనసాగుతోంది. ఇంటింటికీ రెండు మూడు పథకాలు అందుతున్నాయి. జగనన్న పాలనకు వందశాతం మార్కులును వేస్తున్నామంటూ చిట్లూరు గ్రామ ప్రజలు ఇంటింటా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డిమాజీ ఎంపిపి, మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి, జెడ్పిటిసి మాసన వెంకటరమణ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారెడ్డి ఏవో నాగమణి, హార్టీకల్చర్ అధికారిణి నాగమణి, వైస్ ఎంపిపిలు రవిశంకర్ రెడ్డి (బాబు), బాబు, సర్పంచ్ రామాంజులు, మాజీ సర్పంచ్ మురళీ మోహన్ రెడ్డి, ఎంపిటిసి చిన్న నరసింహులు, మాజీ ఎంపిపి నక్కా నారాయణ, మాజీ ఎంపిటిసి హరినాథరెడ్డి, ఆదిరెడ్డి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శివ శంకర్, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచులు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి, ఆంజనేయులు. హస్తకళల డైరెక్టర్ హుసేన్, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బా రెడ్డి, మాజీ సర్పంచ్ గడికోట గోపాల్ రెడ్డి, యోగాంజులు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, డీలర్ రమేష్, కనపర్తి చెన్నారెడ్డి, సత్యా యాదవ్, నారాయణ రెడ్డి, చలమారెడ్డి, విశ్వనాథ రెడ్డి, రామసుబ్బారెడ్డి, పడిగేల శ్రీనివాసులు, షబ్బీర్, వెంకట రమణ, నరసింహులు, భద్రయ్య, శంకర్ రెడ్డి, కుమ్మరపల్లె అమరనాథ రెడ్డి, రామ్ బసిరెడ్డి, చంద్రయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు, బాబు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రశంసాపత్రం

ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: జిల్లాపరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డికి కేంద్ర ఆరోగ్యశాఖ (మినిస్టరీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, గవర్నమెంట్ ఆఫ్ ఇం డియా) ప్రశంసాపత్రాన్ని శుక్రవారం జారీ చేసింది. ఇటీవల 200 మంది టీబీ రోగులను దత్తత తీసుకొని వారికి పౌష్టికాహారం అందచేశారు. ప్రధానమంత్రి టీబీ ముక్తిభారత్ అభియాన్ కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ అందించిన సహకరం విలువైనదని, టీబీ నివారణకు దోహదపడినందుకు అభినందించింది.ఈ నేపథ్యంలో శనివారం రాజంపేట ఏరియా హాస్పిట ల్లో డిప్యూటీ డీఎం హెచ్‌ఓ ఎస్సీ కృష్ణ ఆధ్వర్యంలో టీబీ నివారణా విభాగం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీ పోలా శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ యల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షనియం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి, నోడల్ ఆఫీసర్, రైల్వే కోడూరు మెడికల్ ఆఫీసర్ యూనిట్, టీబీ సూపర్వైజర్, రిటైర్డ్ సిహెచ్ఓ పిల్లి పిచ్చయ్య, జయ ప్రకాష్, గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ వడ్డే శీను, రాజంపేట మండల కన్వీనర్ రామ్మోహన్ నాయుడు, రాజంపేట వైఎస్ఆర్సిపి మహిళా కార్యదర్శి మిరియాల సురేఖ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల్లో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉద్యాన పంటలలో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు రైతులకు భరోసా ఇచ్చారు. ఓబులవారిపల్లి మండలంలో ఇటీవల వీచిన ఈదురుగాలులకు అకాల వర్షానికి నష్టపోయిన కాకర్లవారిపల్లి వైసీపీ నాయకులు గిరి నాయుడు కు చెందిన బొప్పాయి తోటను శనివారం ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పడిపోయిన బొప్పాయి పంట పరిహారం కొరకు అంచనా వేయాలని ఉద్యాన శాఖ అధికారి ఆసియా ను ఎమ్మెల్యే ఆదేశించారు. పంట నష్టం అంచనా వేసి ఉద్యాన శాఖ ఉన్నతాధికారుల కు పంపిస్తామని సమాధానం ఇచ్చారు. పంటను రైతులు కంటికి రెప్పలా కాపాడుకున్న ప్రకృతి కన్నీరు చేయడం బాధాకరమన్నారు. సర్పంచి నారాయణరెడ్డి, ఎంపిడిఓ విజయరావు, తాహశీల్దారు పీరుమున్నీ, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, వైసిపి నాయకులు సుధాకర్ నాయుడు తదితరులు ఎమ్మెల్యే వెంట పంట పరిశీలనలో పాల్గొన్నారు.

ఘనంగా రమబాయి అంబేడ్కర్ 88వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు : ఘనంగా రమబాయి అంబేడ్కర్ 88వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.తాను కొవ్వొత్తిలా కరిగిపోతూ మన అందరి జీవితాల్లో వెలుగులు నింపిన మాతృమూర్తి అని మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహయ కార్యదర్శి నగరిమడుగు సుబాష్,భారతీయ అంబేడ్కర్ సేన అన్నమయ్య జిల్లా కో-కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు అన్నారు మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ సతీమణి రమాబాయి అంబేడ్కర్ 88వ వర్ధంతి సందర్భంగా స్థానిక పీలేరు మండల మాలమహానాడు కార్యాలయంలో రమాబాయి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహయ కార్యదర్శి నగరిమడుగు సుబాష్,భారతీయ అంబేడ్కర్ సేన అన్నమయ్య జిల్లా కో-కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ తాను కోవొత్తిలా కరిగిపోతూ మన అందరి జీవితాల్లో వెలుగులు నింపిన మాతృమూర్తి రమాబాయి అంబేడ్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,బాస్ పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రబల్లి మల్లికార్జున, బాస్ సీనియర్ నాయకులుఎల్లమంద నారాయణ,మాలమహానాడు మండల కార్యవర్గ సభ్యులు గుండ్లురూ రవీంద్ర, బొప్పసముద్రం అనంద్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట : ఎన్నారై టీడీపీ కువైట్ ఆధ్వర్యంలో శనివారం శకపురుషుని ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్ అర్ ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ మెంబర్ వెంకట్ కోడూరి,అధ్యక్షులు నాగేంద్ర బాబు, ఉపాధ్యక్షులు రహ్మతుల్లా, ప్రధాన కార్యదర్శి మల్లి మారౌతు, కోశాధికారి రాచూరి మోహన్, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీనివాసరాజు వెలిగండ్ల మరియు నాలుగు గవర్నరేట్ కోర్దినటర్స్ ఓలేటి రెడ్డయ్య చౌదరి, రమేష్ కొల్లపనేని, ముస్తాక్ ఖాన్, బుంగటావుల గుండయ్య నాయుడు, మురళి కేశినేని, రవి మలిశెట్టి, మనోహర్, నిర్మల, నరసింహ, మహేష్ గౌడ్, రాజేష్ మరియు నారా, నందమూరి, పరిటాల అభిమానులు తెలుగుదేశం కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అన్న ఎన్టీఆర్ చేసిన సినిమా పాత్రలు గురించి మనం ఏ దేవుడిని అయిన తలుచుకుంటే మదిలో వచ్చే రూపం అన్న ఎన్టీఆర్‌దే అని, రాజకీయ రంగంలో అన్న గారు చేసిన మంచి పనులు కిలో బియ్యం 2 రూపాయలకి ఇవ్వడం మహిళలకు ఆస్తిలో సామాను హక్కు కల్పించడం మరెన్నో ఆయన చేసిన గొప్ప పనులు గురించి కొనియాడారు. అక్కడకి వచ్చిన అందరూ అన్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు లో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నాం అని కొనియాడారు. ఈ ప్రోగ్రాంని ఇంత పెద్ద విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎన్.ఆర్.ఐ టీడీపీ కువైట్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

వేసవిలో చిన్నపిల్లలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

విశాలాంధ్ర-సుండుపల్లె : ఈ వేసవిలో ఎండలు అధికంగా ఉన్నందున చిన్నపిల్లలు, వృద్దులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుండుపల్లె ఎస్ఐ రామకృష్ణ సూచించారు. ఇందులో భాగంగా చిన్నపిల్లలు ఊరికి చుట్టు పక్కల ఉన్న బావులు, వంకలు, కుంటలు, చెరువులలో ఈత కోసం వెళ్ల ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారని తల్లిదండ్రులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే వేసవి సెలవులు ఉన్నందున ఇంటికి తాళాలు వేసి పిల్లలతో బంధువులు ఇళ్లకు వెళ్లేవారు వారి విలువైన వస్తువులను, డబ్బులను తమతో పాటు తీసుకొని వెళ్లాలని లేకపోతే బ్యాంకు లాకర్‌లో పెట్టుకోవాలని సూచించారు. దొంగతనాలు అరికట్ట డంలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు తిరుగు తుంటే డయల్ 100కు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు.

2024 ఎన్నికలే లక్ష్యంగా మహానాడు

పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది రాష్ట్రం

అధినేతకు వెండి గదను అందజేసిన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గంటా నరహరి

విశాలాంధ్ర -రాజంపేట: రాజమహేంద్రవరం పసుపు శ్రేణులతో జనసాంద్రమైంది. తొలి రోజు మహానాడు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకలను చరిత్రలో నిలిచిపోయేలా మహానాడును ఘనంగా నిర్వహించేందుకు టీడీపీ ఏర్పాట్లు చేసింది. రెండ్రోజులపాటు మహానాడు జరగనుంది. అన్నమయ్య జిల్లాలో టీడీపీ బలోపేతం కావడానికి ఈ మహానాడు దోహదపడుతుందని.. నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టీడీపీ కార్యకర్తలు రాజమండ్రికి చేరుకోవడంతో సందడిగా మారింది. రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరిలో మహానాడు కోసం కళ్లు చెదిరే ఏర్పాట్లు చేశారు టీడీపీ శ్రేణులు. 15 వేల మంది కూర్చొనేలా 9 గ్యాలరీలు ఏర్పాటు చేశారు. లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు సంబంధించిన ఫొటోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరం, సభ్యత్వ నమోదు, విరాళాల సేకరణ వంటి ఏర్పాట్లు చేశారు. వీఐపీలకు, పార్టీ ప్రతి నిధులకు గోదావరి రుచులను, ఆతిథ్యాన్ని చూపించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 200 రకాల వంటకాలను తయారు చేయిస్తున్నారు.

ఎన్నికలే లక్ష్యంగా..

సార్వత్రిక ఎన్నికలకు కేవలం యేదాది సమయం మాత్రమే ఉండటంతో పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టీడీపీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను తమకు అనుకూలంగా మలచుకోవాలని ఆ పార్టీ భావిస్తోంది. మహానాడు నిర్వహణకు ప్రభుత్వం కావాలనే అడ్డంకులు కల్పిస్తోందని ఆ పార్టీ శ్రేణులు ఆరోపించారు. వైసీపీ సర్కార్ కక్షపూరిత ధోరణిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తోంది. మరోవైపు పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ రాజమండ్రి చేరుకొని పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశంలో పాల్గొన్నారు. మహానాడు అజెండాతో పాటు పార్టీ పరంగా అనుసరించే రాజకీయ విధానాలపై చర్చించారు. ఇవాళ ప్రతినిధుల సభ, రేపు మహానాడు బహిరంగసభ నిర్వహించనున్నారు. మొత్తం 15 తీర్మానాలు చేయాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఎన్నికలకు ఏడాది సమయం మాత్రమే ఉండటంతో టీడీపీ మేనిఫెస్టో కూడా ప్రకటించనున్నట్లు సమాచారం. చరిత్రలో ఎన్నో మరపురాని ఘట్టాలకు వేదికగా నిలిచిన రాజమండ్రి నుంచే ఎన్నికల శంఖారావాన్ని పూరించాలని చంద్రబాబు యోచిస్తున్నారు. తెలుగుదేశంపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తానికి టీడీపీ ఈ మహానాడును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించి తెలుగు తమ్ముళ్లలో జోష్ నింపాలని భావిస్తోంది.

అధినేతకు వెండి గదను అందజేసిన గంటా నరహరి..

రాజమహేంద్రవరంలో శనివారం జరిగిన మహానాడు వేదికపై రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గంటా నరహరి కురుక్షేత్రం లాంటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మీద యుద్ధానికి సిద్ధం కావాలని సూచనగా అధినేత చంద్రబాబు నాయుడు కు వెండి గదను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అసెంబ్లీలో చంద్రబాబునాయుడు ను అన్యాయంగా తనని తన కుటుంబ సభ్యులను అవమానించి నప్పుడు నేను మళ్ళీ గెలిచి ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగు పెడతాను అని,ఇది గౌరవ సభ కాదు, కురుక్షేత్ర సభ అని సభ నుండి బయటకు రావడం మనకు తెలిసిందే అన్నారు. కాబట్టి దానికి గుర్తుగా గంటా నరహరి కురుక్షేత్రం లాంటి రాబోయే ఎన్నికల్లో యుద్ధానికి సిద్ధం కావాలని చంద్రబాబు నాయుడు కు గదను ఇవ్వడం జరిగిందన్నారు. మహానాడు సాక్షిగా చంద్రబాబునాయుడు స్వీకరించి గంట నరహరిని మెచ్చుకొని నియోజక వర్గంలో బాగా పనిచేస్తున్నారని అభినందించడం జరిగిందన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయతీ టౌన్‌లోని లక్ష్మీనగర్, పగడాలపల్లి తదితర ప్రాంతాలలో సిమెంట్ రోడ్డు, అండర్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం కోసం శనివారం ఉదయం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కోడూరు గ్రామపంచాయతీ సహకారంతో గ్రామసచివాలయం ద్వారా 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించామన్నారు. దశలవారీగా అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, పంచాయితీ సెక్రటరీ కె. రామసుబ్బారెడ్డి, ఎంపిటిసిలు జనార్దన్ రాజు, సుబ్రహ్మణ్యం,రౌఫ్, స్థానిక వైసిపి నాయకులు బి నాగరాజు, కరీముల్లా, మారెళ్ళ చందు, మహమ్మద్, దామర్ల గణేష్, గల్లా శ్రీనివాసులు, తదితరులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎపి మహిళా సమాఖ్య నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎపి మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్రమ్మ అద్వర్యంలో చిన్నఓరంపాడు గ్రామ పంచాయతీలోని శ్రీవాణి హైస్కూల్ లో ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి. నాగమ్మ అధ్యక్షతన శనివారం ఎపి మహిళా సమాఖ్య నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా షేక్ అజీమా, కార్యదర్శిగా మరస కృష్ణవేణి, సహాయ కార్యదర్శులు చిట్వేల్ దుర్గ, వై.అంకమ్మ, చిట్వేల్ సరస్వతి, ఉపాధ్యక్షులు పత్రా వరమ్మ, ఓరపల్లి సరస్వతి, చంద్రకళ, తదితరులు 21 మందితో నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, డిహెచ్ పిఎస్ అన్నమయ్య జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు డి.నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శులు దార్ల రాజశేఖర్ (కోడూరు), సెల్వం కుమార్ (పుల్లంపేట), నరసమ్మ, చిన్నక్క, నిర్మలమ్మ, శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి తిరుణాల

విశాలాంధ్ర-సుండుపల్లె : శ్రీ ఆంజనేయస్వామి తిరుణాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చారు. మొక్కు బడులు తీర్చుకున్నారు. టెంకాయ చిప్పలు వేలం పాటను బుట్టిమాని వెంకటరమణ దక్కించుకున్నారు. చిన్నగొల్లపల్లె - సానిపాయి మర్రిచెట్టు దగ్గర శ్రీ ఆంజనేయస్వామి గుడి దగ్గర శనివారం ఉదయం 9 గంటలకు కొబ్బరి చిప్పల వేలంపాట వేయడం జరిగింది. చిన్నగొల్లపల్లె గ్రామ సర్పంచ్ రామా జయచంద్ర అధ్యక్షతన ఇరుగ్రామాల పెద్దల అంగీకారంతో వేలంపాట సజావుగా కొనసాగించి రూ.3500లతో తన సోంతం చేసుకున్న బుట్టిమాని వెంకటరమణ ఆయనను సర్పంచ్ అభినందించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి యర్రయ్య, వెంకటపతి, చిన్నయ్య, సిద్ద నాగయ్య, గుగ్గిళ్ళ వెంకటేష్ ,శీను, వెంకటసుబ్బయ్య, సుధాకర్, సురేష్ కుమార్ రెడ్డి, తిమ్మయ్య, తేజ పలువురు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రం పనితీరుపై స్పెషల్ ఆఫీసర్ అసంతృప్తి

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలం లోని నడిమి కండ్రిక గ్రామపంచాయతీలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ సీనియర్ ఐఏఎస్ అహ్మద్ బాబు జిల్లా కలెక్టర్ గిరీష శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో తనిఖీ నిర్వహించారు అక్కడ ఉన్న పాలు కోడిగుడ్లు గర్భవతులకు అందిస్తున్న ఖజురు పండ్లు చిక్కీ పరిశీలించారు నాసిరికమైన చిక్కి ఖర్జూర పండ్ల పై అసంతృప్తి వ్యక్తపరిచారు అంగన్వాడి పరిసర ప్రాంతాలు శుభ్రంగా లేనందుకు శుభ్రపరచాలని సూచించారు నాసరికమైన తిండి పదార్థాలు ఎలా అందిస్తున్నారని ఇంకా పై ఇలాంటి పదార్థాలు అందిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుపెట్టి అంగన్వాడి కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతో గ్రామాలలో గర్భవతులకు పిల్లలకు ఆరోగ్యకరంగా ఉండాలని ప్రభుత్వం దృఢ సల్కల్పంతో ఉందని అన్నారు

ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే మేడా

వైద్య సౌకర్యాల గురించి సిబ్బంది, డైరెక్టర్లతో ముఖా-ముఖి ఏర్పాటు

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణంలోని 100 పడకల ఏరియా వైద్యశాలను రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు.ఆసుపత్రి సిబ్బందితో, డైరెక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అయన రోగుల పట్ల సిబ్బంది వ్యవహరిస్తున్న పని తీరును అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది వైద్యశాలలోని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ అయన స్పందిస్తూ ఉన్నతాధికారులతో చరవాణి సంభాషణ ద్వారా మాట్లాడి సమస్యలు పరిస్కార దిశగా కృషి చేశారు. రాత్రి వేళల్లో అందుబాటులో ఉండవలసిన వైద్యుల గురించి వైద్యశాల సౌకర్యాల చర్చించి పలు సలహా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ వడ్డే శ్రీను, హాస్పిటల్ సూపర్నెంట్ రాజు, రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

శిశు సంక్షేమం తల్లి బాధ్యత

విశాలాంధ్ర-పీలేరు : శిశువు ప్రమాద సంకేతాలను,తల్లి గుర్తించే పరిజ్ఞానం ఉన్నప్పుడే శిశు సంరక్షణ సాధ్యమని,హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు.తలుపుల పి.హెచ్.సి పరిధి లోని యం.సి పాలెం లోప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించిన "శిశు సంక్షేమం తల్లి బాధ్యత" అంశముపై అవగాహనకార్యక్రమం నిర్వహించడమైనది. ప్రేమ, ఆప్యాయత,అనురాగం కోసం తల్లి బిడ్డ అరునెలల వరకు ఒక యూనిట్ గా ఉండాలని,ఫలితంగా తల్లి స్పర్శ శిశువుకి భద్రత భావం కలగడమే కాకుండా,బిడ్డ మేధస్సు వృద్ధికి చక్కగా దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమములో ఏఎన్ఎం వసుంధర సిహెచ్ఓ నాగముత్యం ,ఆశా కార్యకర్తలు శిరీష,కమల అంగన్వాడి టీచర్ మొదలగు వారు పాల్గొన్నారు.

వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు ఎస్పీ ఆర్ గంగాధర రావు ఆదేశాల మేరకు వేసవికాలంలో దొంగతనాలు జరగకుండా తమ ఇండ్ల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని పీలేరు మండల,పట్టణ ప్రజలకు సిఐ మోహన్ రెడ్డి తెలిపారు.కొంతమంది విద్యుత్ సరఫరా అంతరాయం కలిగి నపుడు మిద్దెలపైకి వెళ్లి పడుకోవడం, తాళాలు దిండ్ల కింద పెట్టి పడుకోవడం,తాళాలు వేయకుండా ఆలాగే ఉంచ డంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని, కుటుంబ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కుటుంబ సభ్యులు తమ స్వంత పనిమీద గుళ్లకు,యాత్రలకు,బంధువుల ఇండ్లకు ఎక్కడికి వెళ్లాలన్నా పోలీసు వారికి తెలియజేస్తే రాత్రిపూట పోలీసులు బీట్ ఒకటికి రెండుసార్లు ఉండే అవకాశం ఉంటుందని మీరు మీ పనిమీద బైట వెళ్ళినపుడు తమఇండ్లల్లో విలువైన వస్తువులు ఉంచారాదని అన్నారు.వేసవికాలంలో విద్యార్థులకు సెలవులు ఉండడంతో పిల్లలు తమ స్నేహితులతో ఈత పేరుతో చెరువులు,కుంటలు, బావులు, దగ్గరకు వెళ్లరాదని పిల్లల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రమాదం పొంచి ఉన్న చోట సూచికలుఏర్పాటు చేశామని అన్నారు.మనం ప్రతిరోజూ జరిగే ప్రమాదాలు పత్రికలు, టివి లు,షోషల్ మీడియాలో చూస్తున్నాము తల్లి దండ్రులు పిల్లలపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పట్టణంలో సిసి కెమెరాలపై ప్రత్యేక దృష్టి సారించిన సిఐబాబాసాహెబ్,పీలేరు అర్బన్ సిఐమోహన్ రెడ్డిఎస్పీ ఆర్ గాంగాధరరావు ఆదేశాల మేరకు వారు పట్టణంలో పలు చోట్ల సిసి కెమెరా ఫుటేజ్ లను పరిశీలించి పోలీస్ కార్యాలయంలో ఫుటేజ్ లను తనిఖీలు చేపట్టారు. పట్టణంలో పలుచోట్ల 40 చోట్ల సిసి కెమెరాలు ఉంచామని, ముఖ్యమైన మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, పట్టణంలో దుకాణదారులు అందరూ తమ దుకాణాల వద్ద రాత్రిపూట సిసి కెమెరాలు ఆన్ లో ఉంచి అందుబాటులో ఉండాలని పట్టణ దుకాణ దారులను కోరారు.మండలం,పట్టణంలోని ఎవ్వరైనా,ఎంతటి వారినైనా సరే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.

నేడు ఎన్‌పిఎల్-7 ఫైనల్ మ్యాచ్

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని అరవపల్లె క్రీడా మైదానంలో జరుగుతున్న ఎన్‌పిఎల్ - 7 సీజన్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరగనున్నట్లు కార్యనిర్వాహకుడు పల్లె గ్రీష్మంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు ఉదయం తొమ్మిది గంటలకు నందలూరు సికిందర్ లెవెన్స్ మరియు వెంకటరాజు పేట గోపి లెవెన్స్ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనున్నట్లు, మధ్యాహ్నం క్రీడాకారులకు, ప్రేక్షకలకు కీర్తి శేషులు పి.మునిశంకర్ ప్రాణ మిత్రుల సహకారంతో భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఫైనల్ మ్యాచ్ నందు గెలిచిన విన్నర్‌కి యాభై వేల రూపాయలు, రన్నర్ ముప్పై వేల రూపాయలు సాయంత్రం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నందు అందజేయనున్నట్లు ప్రకటించారు. క్రీడా మైదానము యొక్క ప్రహరీగోడ పునర్నిర్మానానికి సహకరించిన దాతలకు చిరు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

సాయి బాబాస్వామిని దర్శించుకున్న ఆర్టీవో



విశాలాంధ్ర-బి.కొత్తకోట: నగర పంచాయతి లోని స్థానిక పాశం వీధిలో గల సత్యసాయి బాబా మందిరంలో బాబావారిని మదనపల్లి ఆర్టీఓ దినేష్ చంద్ర శనివారం దర్శించుకున్నారు. సత్యసాయి సేవాసమితి ఆహ్వానం మేరకు ఆయన మందిరానికి విచ్చేశారు.భక్తి తో సత్యసాయి బాబాకు పూజలు నిర్వహించారు. మందిరం ఆహ్లాదకర వాతావరణంలో ఉందని పేర్కొన్నారు. అలాగే బాబా మందిరం లో ధ్యానం చేసుకుంటే ఎన్ని సమస్యలు ఉన్న మనసుకు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యసాయిబాబా మందిర్ నిర్వహికులు శేఖర్, టి.షాజహాన్ ఖాన్,ఖాజా ఖాన్, డి.లోక నాథ్ రెడ్డి,మోహన్ రెడ్డి,శివరాం రెడ్డి,ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలికిరి ఎస్సైగా యస్ కె రహీముల్లా

విశాలాంధ్ర-పీలేరు : కలికిరి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా యస్ కె రహీముల్లా బాధ్యతల సేకరించినట్లు తెలిపారు. గతంలో కలికిరి పనిచేస్తున్న ఎస్ఐ లోకేష్ రెడ్డిని మదనపల్లికి బదిలీ చేయడం అందరికీ తెలిసిన విషయమే, కాగా గత కొంతకాలంగా కలికిరిలో ఎస్ఐ పోస్ట్ ఖాళీగా ఉండడం ప్రస్తుతం వీరబల్లి మండలం సబ్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న యస్ కె రహీముల్లాను అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కలికిరి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

ముస్తఫా మసీదులో బోరు ఏర్పాటు

విశాలాంధ్ర-పీలేరు :-పీలేరు పట్టణంలోని సైనిక్ నగర్ లోని ముస్తఫా మస్జిద్‌లో బోర్ కోసం కొత్త మోటారు ఏర్పాటు చేయడమైనదని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు. మసీదు నందు నూతన బోరు,మోటర్ వేసినందుకు మసీదులోని ముత్తవల్లీలు,మత పెద్దలు సర్పంచ్ హబీబ్ ను అశ్విర్వధించారు. అదేవిదంగా ఆవులపల్లిలో తాగునీరు, సాగునీటి అవసరాలపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథరెడ్డి, చిత్తూరు ఎంపీపీ రెడ్డెప్ప , మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

భాస్కర్ ఐటిఐ లో అడ్మిషన్లు ప్రారంభం: ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు చిత్తూరు రోడ్డు మార్గంలో నెలకొని ఉన్న భాస్కర ఐ టి ఐ లో 2023 విద్యాసంస్థలకు గాను ఎలక్ట్రిషన్80, డీజిల్ మెకానికల్20, మోటార్ మెకానికల్20, వైర్ మ్యాన్20, ఖాళీలు ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైర్ మాన్ కోర్స్ మాత్రానికి పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ఎలక్ట్రిషన్, మోటారు మెకానిక్స్ రెండు సంవత్సరాలు కోర్సు పూర్తి చేయవలసి ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాలకు 9010051288, 9490418528 సంప్రదించాలని కోరారు. ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు త్వరితగతిన ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అధ్యాపక బృందం రాజశేఖర్, రాజేష్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో పాల్గొన్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పీలేరు :-పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డిని పీలేరు టీడీపీ శ్రేణులు కలిశారు.వారు మాట్లాడుతూ నాయకులపై నమ్మకం తెలుగుదేశంపార్టీపై అభిమానంతో మహానాడుకు తరలిరావడంతో సంతోషం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో గాండ్ల పార్లమెంటు సాధికార కమిటీ సభ్యుడు విజయ్ కుమార్ పీలేరు మండలం బిసి అధ్యక్షుడు అప్ప స్వామి గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు భాస్కర్ టిడిపి కార్యకర్తలు బండి సహదేవ బీసీ సెల్ అధ్యక్షుడు పి నాగరాజు కార్యకర్త రఘునాథ్ పాల్గొనడం జరిగింది.

సెమీఫైనల్‌కు చేరిన సాఫ్ట్‌బాల్ జట్లు

విశాలాంధ్ర -సుండుపల్లె : గత రెండు రోజు లుగా సుండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం సాయంత్రం బాయ్స్ గర్ల్స్ సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. కడప వర్సెస్ విజయనగరం అనంతపురం వర్సెస్ గుంటూర్ గర్ల్స్ లో కడప వర్సెస్ గుంటూరు అనంతపూర్ వర్సెస్ విజయనగరం చేరుకున్నాయి. నేడు సెమీఫైనల్స్ ఫైనల్స్ జరుగుతాయని క్రీడా ఉపాధ్యాయులు తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు బి.వాణి భర్త బి.వేణుగోపాల్, బి.కొత్తకోట, చిత్తూరు జిల్లా వారి సూచనలు మేరకు తెలియజేయడమేమనగా నా కక్షిదారుల యొక్క దస్తావేజు నెంబర్లు 2324/2001 తేది: 02.05.2001 దారపోయినదని సదరు పత్రం విషయమై సంబంధిత బి.కొత్తకోట పోలీసస్టేషన్ నందు తేది: 03.05.2023 న ఫిర్యాదు చేయగా వారు నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్ కూడా జారీ చేసియున్నారు. సదరు పత్రము ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన చిరునామాకు 7 రోజులలోపు తెలియజేయగలరు.

SCHEDULE: Chittoor District, Madanapalle Sub District, B.Kothakota mandal and Village Panchayath, Byepass Road Extn. residential Area near by D.No.14-72-19 & 14-72-20, sy.no.691 bounded on : East: site of venkata narasamma, South: B.Anjamma, West: Road, North:Road, admeasuring 84.44 sq.yds.

మావిళ్ళ హరీష్, అడ్వకేట్,
తిరుపతి, సెల్: 9949995779

పారదర్శకంగా పోలీసు శాఖలో బదిలీలు

- అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో వివిధ పోలీసు స్టేషనులో గత ఐదు సంవత్సరాల నుండి పని చేస్తున్న ఏఎస్ఐస ,హెడ్ కానిస్టేబుల్స్, పోలీసు కానిస్టేబుల్స్ కు మే 27న జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు బదిలీల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందితో స్వయంగా మాట్లాడి, వారి వ్యక్తిగత సమస్యలు, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల అనారోగ్య కారణాలు, స్పౌస్ కోటాకు ప్రాధాన్యత కల్పించి, వివిధ పోలీసు స్టేషనుల్లో ఏర్పడిన ఖాళీలను బదిలీలతో భర్తీ చేశారు. బదిలీల్లో ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జిల్లా ఎస్పీ వ్యవహరించి, సిబ్బంది కోరుకున్న చోటుకు బదిలీ చెయ్యడంతో పోలీసు సిబ్బంది తమ ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి. రాజ్ కమల్, డీఎస్పీ సత్యనారాయణ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల వ్యక్తిగత పరిశుభ్రత పై మెప్మా ఆధ్వర్యంలో ఆరోగ్య పరిశుభ్రత అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మహిళల వ్యక్తిగత పరిశుభ్రత రుతుచక్ర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్,మెడికల్ అధికారులు డా.రాధిక, డా.శ్రావణి ముఖ్య అతిధులు గా పాల్గొని ప్రసంగించారు. డా. రాధిక మాట్లాడుతూ మహిళలు నెలసరి సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐరన్ పుష్టిగా లభించే పౌష్టిహారం తీసుకోవాలని సూచించారు. మెప్మా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను కమీషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, మెప్మా సి ఎం ఎం అబ్బాస్, సిఓలు, ఆర్.పి లు, ఏఎన్ఎంలు మహిళలు పాల్గొన్నారు.

చంద్రబాబును సన్మానించిన గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాజ మహేంద్ర వరం లో జరిగిన మహానాడులో మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర టిడిపి కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా, కడప జిల్లా ఇంచార్జి అమీర్ బాబులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ ముస్లింలను అన్ని రకాలు గా ఆదుకుంటామని చంద్ర బాబు నాయుడు మహానాడు నందు తీర్మానించారు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముస్లిం లకు అన్ని రకాలుగా మోసం చేశారని, తెలుగు దేశం ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలను తుంగలో తొక్కార న్నారు. ముస్లింలను దామాషా ప్రకారం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తామని చంద్ర బాబు చెప్పారన్నారు.

సబ్సిడీ వేరుశనగ కాయలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ జెడ్పిటిసి ఉపేంద్ర రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 2023 ఖరీఫ్ సాగు కోసం అందించే సబ్సిడీవేరుశనగ కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పిటిసి ఉపేంద్ర రెడ్డి , మాజీ మండలాధ్యక్షుడు కలకట నాగిరెడ్డి తెలిపారు. శనివారం శెట్టిపల్లి సదిపిరి వాండ్లపల్లిలో రైతులకు వేరుశనగ సబ్సిడీ కాయలను అందించారు. వేరుశనగ విత్తన కాయలు సకాలంలో అందించడం మంచిదన్నారు. రైతులు వేరుశనగ సాగుకు సర్వం సిద్ధం చేసుకుని అదునులో విత్తన సాగు చేపడితే మంచి దిగుబడి వస్తాయన్నారు. మండల వ్యాప్తంగా 40 శాతం సబ్సిడీతో రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి రామాంజనేయరెడ్డి మండలానికి 1710 క్వింటాళ్ల మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటికే 1165 క్వింటాళ్ల ఆర్బికే కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. 30 కేజీలబస్తా రైతుకు రూ.1773 అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దబీడికి సర్పంచ్ వెంకటరమణ నాయక్, వాయలపాటి ఆనందరెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారి శ్రీధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తెగ తాగేశారు

- -పొంగిన బీర్లు..ఊపేసిన మద్యం- 87 రోజుల్లో రూ,247 కోట్ల మద్యం విక్రయాలు.
- రోజూ సుమారు రూ,3 కోట్ల మద్యం గుట గుట
- తాగేసిన లిక్కర్ 233735 కేసులు.బీర్లు 83478 కేసులు
- కడప కంటే మూడు రెట్లు ఎక్కువ గా ప్రొద్దుటూరు.

విశాలాంధ్ర-కడప : వేసవి తాపం తీరాలి, కాయ కష్టం మరిచిపోవాలి, మత్తు దిగి వణుకు రాకుండా చూసుకోవాలి,స్నేహితులతో ఎంజాయ్ చేయాలి సాకులు ఏవైతే నేమి బీర్లు పొందేలా ! మద్యం ఊపేసేలా తెగ తాగేశారు. జిల్లాలో మూడు నెలల్లో మద్య విక్రయాలు చూస్తే మందుబాబులు జిల్లాకే కిక్కెక్కించేశారు. మూడు నెలలకు ఇంకా నాలుగు రోజులు తక్కువే అని చెప్పాలి. అంటే 87 రోజులకే రూ,287 కోట్ల రూపాయల మద్యం విక్రయాలు కడప జిల్లాలో జరిగాయి. రోజుల ప్రకారం లెక్కిస్తే రోజు రూ,2.87 వేల రూపాయల పైచిలుకు అంటే సుమారు మూడు కోట్ల రూపాయల మద్యం గుటగుట తాగేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది, కాంట్రాక్టర్లకు బిల్లు రాక కష్టజీవికి పని దొరకడం లేదు, వ్యాపారాలు తగ్గాయి, సామాన్యుడికి కాసుల కష్టాలు తప్పడం లేదనే మాటలు మద్యం విక్రయాల ముందు బలాదూర్ అయ్యాయి. తినడానికి కష్టమేమో కానీ, తాగడానికి ఏ ఢోకా లేదనే రీతిలో జిల్లాలోని మందుబాబులు తెగ తాగేశారు తాగేశారు.

87 రోజుల్లో రూ,2.47 కోట్ల తాగుడు

జిల్లాలో 87 రోజులు అంటే మార్చి ఒకటి నుంచి మే 26వ తేదీ వరకు 2 47 కోట్ల 15 లక్షల 30 వేల 359 రూపాయల విలువ కలిగిన మద్యం విక్రయాలు జరిగారు. కడప ,పొద్దుటూరు డిపోల పరిధిలో ఈ మేరకు విక్రయాలు జరగ్గా కడప కంటే మూడు రెట్లు అధికంగా పొద్దుటూరు డిపో పరిధిలో విక్రయించారు. కడప డిపో పరిధిలో 67 కోట్ల 57 లక్షల 8 వేలా 8 80 రూపాయల మద్యం అమ్మకాలు జరగ్గా ప్రొద్దుటూరు డిపో పరిధిలో 179 కోట్ల 58 లక్షల 21 వేల 479 రూపాయిలు మద్యం విక్రయించారు .రెండు డిపోల పరిధిలో మార్చి నెలలో 86 కోట్ల 58 లక్షల 85 వేలా 80 విక్రయాలు జరిగాయి.ఏప్రిల్ నెలలో 85 కోట్ల 95 లక్షల 90 వేల 990 విక్రయాలు జరగ్గా మే నెల 26వ తేదీ వరకు 74 కోట్ల 60 లక్షల 54 280 రూపాయల మేరకు విక్రయించారు.

3.17 లక్షల కేసు మద్యం గుట గుట

జిల్లాలో ఈ మూడు నెలల కాలంలో 3 లక్షల 17 వేలా 217 కేసుల మద్యము, బీర్లను తాగేశారు .వీటిలో 2లక్షలా 33 వేలా 735 కేసుల ఐ ఎం ఎల్ లిక్కర్ కాగా, 83 478 కేసుల బీర్లు తాగేశారు. జిల్లాలోని కడప డిపో పరిధిలో 40 ప్రభుత్వం మద్యం దుకాణాలు, ప్రొద్దుటూరు పరిధిలో 24 మద్యల దుకాణాలు కలిపి 124 దుకాణాలు ఉన్నాయి.

బీరు బాబులు దిగాలు

వేసవి దంచేస్తోంది .బయటికి వెళ్తే తడి ఆరిపోతుంది. ఇలాంటి సమయంలో చాలామంది బీరు తాగి తాపం తీర్చుకోవాలని అనుకుంటారు. దీంతో వేసవిలో బీర్లకు బాగా డిమాండ్ పెరుగుతుంది. ఈ ఏడాది ఎండ తీవ్రత మరింతగా ఉండడంతో బీర్లకు కూడా డిమాండ్ బాగా ఉంది. అయితే మే నెలలో బీర్లు తగినంతగా బీర్లు సరఫరా కావడంలేదు.దీంతో బీరు బాబులు దిగాలు పడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఒకే రకమైన బీరు సరఫరా అవుతుంది. అది కూడా అన్ని షాపులకు తగినంతగా సరఫరా కావడం లేదు .బీర్లు లోడ్ రాగానే రాగానే బ్రాంధీ షాపుల యజమానులు చుట్టుకొని దొరికిన కాడికి తీసుకెళుతున్నట్లు సమాచారం. తగినంత బీరు సరఫరా ఉంటే బీరు ప్రియులు సేవించేవారు. విక్రయాలు కూడా మరింత పెరిగేవి.బీర్ల సరఫరా తగినంత లేని పరిస్థితుల్లో రోహిణీ కార్తి రావడంతో బీరు ప్రియులు తాపం తీర్చుకోవడానికి బీర్లు కోసం మరింత వెంపర్లాడాల్సి వస్తుందేమో!!

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- విలేకరుల సమావేశంలో డిఎస్పి మహబూబ్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రస్తుతం జరుగుతున్న పలు విధాల అసాంఘిక కార్యక్రమాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాయచోటి డిఎస్పి మహబూబ్ బాషా పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా యస్.పి ఆర్. గంగాదర్ రావు ఆదేశాల మేరకు రాయచోటి సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడారు. రాయచోటి సబ్ డివిజన్ నందు సైబర్ క్రైమ్ పై డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మీడియా మిత్రుల ద్వారా తమకు కొత్త నంబర్స్ నుండి కాల్స్ వచ్చిన లేక ఏమి అయిన లింక్ వచ్చిన అదేవిదంగా మీరు సదరు ఆప్ నందు కొంచం డబ్బు ఇన్వెస్ట్ చేయండని మీ డబ్బు కొద్ది రోజులలోనే రెట్టింపు అవుతుందని కొత్త వ్యక్తి ల నుండి ఫోన్ కాల్స్ వచ్చిన ప్రజలు అటువంటి తప్పుడు ప్రకటనలను నమ్మవద్దని ఆవిధంగా ఏమి అయిన ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లకు సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా సాంకేతిక యుగంలో దొంగలు తెలివి మీరారు కాబట్టి మన గుర్తింపు ధ్రువీకరణలను దొంగిలించి, ఖాతాల నుంచి డబ్బులు లూటీ చేస్తున్నారని తెలిపారు. మనకు తెలియకుండానే మన పేరుతో రుణాలు తీసుకుంటున్నారు. అందుకే పాన్, ఆధార్, బ్యాంకు ఖాతా, డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. ముఖ్యంగా ఆన్లైన్లో, ఫోన్ల ద్వారా మనల్ని సంప్రదించే వారిని అస్సలు నమ్మొద్దు. మరియు అదే విధంగా జీవి ఫుట్ బాల్ అనే అప్స్ ద్వారా చాలా మంది ప్రజలు మోస పోతున్నారని తెలిపారు. కావున సదరు మోసపూరిత ఆప్స్ లేక లింక్ లేక ఫోన్ కాల్ లను నమ్మవద్దు అని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి డిఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు రోడ్ ప్రమాదాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన తెలియాలి, తల్లి తండ్రులు తమ పిల్లలకు డ్రైవింగ్ ఇవ్వకూడదని, ఒక ప్రమాదం చాలా మంది ఇండ్లలో తీవ్ర విషదాన్ని ఇస్తాయని, మనం చేసే నిర్లక్ష్యం ఒక మనిషి జీవితం నాశనం అవుతుందని అదే విదంగా అందరూ తప్పని సరి బయటకు వచ్చిన ప్రతిసరి హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి, త్రిబుల్ రైడింగ్ వెళ్ళకూడదు మరియు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని అలాగే డ్రైవింగ్ చేస్తూ ఉన్నపుడు తగు జాగ్రత్తలు పాటించాలి అని నిర్లక్ష్యం విలువ జీవితం అవ్వకూడదు" అని ప్రజలు రోడ్ నిబంధనలు పాటించాలి అనిసూచించారు. మహిళల రక్షణపై డీఎస్పీ మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరూ మహిళల కి గౌరవం ఇవ్వాలి అని ఇప్పుడు ఉన్న సమాజం లో తొందరపాటు మరియు తెలియని తనం చిన్న వయస్సు లోనే వివాహాలు చేయడం వలన సదరు సంసారాలు ఎక్కువ రోజులు సాగడం లేదు. అలాగే స్కూల్ నందు గాని కాలేజ్ నందు మహిళలకు తగిన గౌరవం ఇవ్వాలి అని వారిని ఇబ్బంది పెట్టిన వారు ఎవ్వరూ అయిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ముఖ్యంగా మీడియా మిత్రుల ద్వారా తల్లి తండ్రులకు తమ పిల్లల పై నియంత్రణ అవసరం అని వారి కదలికల పై అవగాహనతో ఉండాలి మరియు ప్రతి ఒక్కరూ దిశా యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని వినియోగించు కోవాలని అని సూచించారు. కుటుంబ సభ్యులతో విహార యాత్రలకు నదులు, చెరువులు మరియు నీటి లోతు ఎక్కువగా వున్న ప్రాంతాలకు వెళ్ళినప్పుడు పిల్లలను నీటి లోనికి దిగకుండా తగు జాగ్రత్త తీసుకొనవలెను. ప్రస్తుతం వేసవి సెలవుల దృశ్యా తల్లిదండ్రులు తమ పిల్లలను ఈత కొట్టుట కొరకు చెరువులు మరియు నీటి లోతు ఎక్కువగా వున్న ప్రాంతాలకు వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి డీఎస్పీ మాట్లాడుతూ ఈ మద్య కాలంలో చాల మంది యువత గంజాయి, కొకైన్ మరియు హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు అయ్యి మద్యం మత్తులో నేరాలకు పాల్పడే అవకాశం కలదు, కావున తల్లిదండ్రులకు తమ పిల్లల పై నియంత్రణ కలిగి వారి ఏమి చేస్తున్నారు అనే విషయాన్ని గమనించి వారి కదలికలపై అవగాహనతో వుండాలి అని తెలియపరుస్తూ, సదరు మాదక ద్రవ్యాలు, క్రికెట్ బెట్టింగ్, కోడి పందేలు, మట్కా, జూదం, నాటుసారా మరియు లిక్కర్ కు సంబంధించిన సమాచారం పోలీస్ లకు ఇవ్వాలని సూచించారు. దొంగతనాలకు సంబంధించి.... ప్రస్తుతం వేసవి సెలవులు ఉన్నందున ఇంటికి తాళాలు వేసి తమ బంధువుల ఇండ్లకు వెళ్ళే వారు వారి యొక్క విలువైన వస్తువులను మరియు డబ్బులను తమతో పాటు తీసుకొని వెళ్లాలని లేక బ్యాంక్ లాకర్ నందు పెట్టుకోవాలని తెలియ చేస్తున్నామన్నారు. అలా చేయడం వలన దొంగల మీ యొక్క డబ్బు మరియు బంగారు నగలను కాపాడు కోవచ్చన్నారు. అలాగే దొంగతనాలు అరికట్టుటలో ప్రజలు పోలీస్ లకు సహకరించిన వారు అవుతారు. అలాగే ఎవరైనా మీ పరిసర ప్రాతాలలో తిరుగుతుంటే డయల్ 100 ద్వారా పోలీస్ లకు సమాచారం అందించాలని తెలియచేస్తున్నాము. కావున మీడియా మిత్రులు పై విషయాలను ప్రజలకు మీడియా ద్వారా తెలియజేసి ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎస్పీ కోరారు.

విద్యుత్ సమస్యలపై ఫీజ్ ఆఫ్ కాల్ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యుత్ సమస్యలపై ప్రజలు విద్యుత్ సంస్థ ఏర్పాటు చేసిన ఫీజ్ ఆఫ్ కాల్ ను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై చంద్రశేఖర్ రెడ్డి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాయచోటి మునిసిపాలిటీ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఫ్యూజ్ ఆఫ్ కాల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని 9490615238 ఇది 24%ఠ%7 పని చేస్తుందని తెలిపారు. ఈ నంబర్ స్పందించని ఎడల రాయచోటి పట్టణం తూర్పు విభాగంలో 9440814300, పశ్చిమ విభాగాల్లో 9440814299 మరియు రాయచోటి రూరల్ 9491052942 నెంబర్లకు ఫీజ్ ఆఫ్ కాల్ చేసి ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న ఫిర్యాదు చేయాలన్నారు.

జనసేనలో అతడే ఒక సైన్యం..

- - పార్టీ అభివృద్ధి కోసం నిరంతర కృషి - కార్యకర్తల్లోనూ నూతన ఉత్సాహం
- - తెరపై నేతలను ప్రజలు ఆదరించేనా.. - మలిశెట్టికే టికెట్ ఇవ్వాలంటున్న నియోజకవర్గ ప్రజానీకం

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర రాజకీయాలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేందుకు, సమ సమాజం కోసం ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ 2014 మార్చి 14 వ తేదీన జనసేన పార్టీని ఏడు సిద్ధాంతాలతో స్థాపించాడు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించినప్పటి నుండి రాజంపేట రాజంపేట నియోజకవర్గంలో మలిశెట్టి వెంకటరమణ జనసేన బలోపేతానికి గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ఆయన చేస్తున్న కృషి వెలకట్టలేనిది. అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం ఒక ఎత్తు అయితే పార్టీ ప్రతిష్టత కోసం నిరంతర కృషి వలుడు అని చెప్పడంలో సందేహం లేదు. పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి నేటి వరకు పార్టీని నమ్ముకున్న కార్యకర్తల సంక్షేమానికి తన సొంత నిధులను కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాడు. ఒకవైపు ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తూనే మరోవైపు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమం ద్వారా గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ అంటేనే మొదట గుర్తుకొచ్చేది మలిశెట్టి వెంకటరమణ అని చెప్పడంలో సందేహం లేదు. ఒకవైపు జనసేన పార్టీ నాయకుడిగా మరోవైపు సామాజిక నేతగా తనదైన శైలిలో పేద ప్రజలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. జనసేన పార్టీ తరఫున ఆపదలో ఉన్నటువంటి ఎంతోమంది అభాగ్యులకు సహాయ సహకారాలు అందించాడు.

ప్రజలకు అందుబాటులో కార్యాలయం ఏర్పాటు:

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించిన వెంటనే ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు మలిశెట్టి వెంకటరమణ రాజంపేటలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించాడు. తెర ముందు మాత్రం చోట, మోటా నాయకులు కూడా ఆయన ఏర్పాటుచేసిన కార్యాలయంలోనే సభలు, సమావేశాలు నిర్వహిస్తూ పత్రికలకు ప్రకటనలు ఇస్తూ ఉనికిని చాటుకుంటున్నారు.

మలిశెట్టికి ఆదరణ ఎక్కువే...

రాజంపేట నియోజకవర్గం నుండి మలిశెట్టి వెంకటరమణ జనసేన పార్టీ తరఫున పోటీలో నిలబడితే అన్ని వర్గాల నుండి ఆయనకు ఆదరణ లభిస్తుందని నియోజకవర్గ ప్రజలు విశ్వసిస్తున్నారు. పార్టీ స్థాపించినప్పటి నుండి నేటి వరకు పదవి ఆశించకుండా పార్టీ శ్రేయస్సు కోసమే ఆయన పని చేయడం జరుగుతోంది. ఆపదలో ఉన్నటువంటి వారికి పార్టీలకు అతీతంగా ఆయన సహాయ సహకారాలు అందించడంతో అన్ని వర్గాల ప్రజలు ఆయనను ఆదరిస్తున్నారు. 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున మలిశెట్టి వెంకటరమణ టికెట్ ఇవ్వకపోతే 2019లో జరిగిన సంఘటనే మరోసారి పునరావృతం అవుతుందని నియోజకవర్గ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

ఎన్నికలవేళ.. తెరపైకి కొత్త ముఖాలు..

2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెరపైకి కొత్త ముఖాలు పరిచయవుతున్నాయి. ఏనాడు ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాళ్లు కూడా ప్రజాసేవ పేరుతో తెరపైకి రావడం జరుగుతోందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కేవలం టికెట్ కోసమే ప్రయత్నాలు తప్ప.. ప్రజాసేవ కోసం కాదని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున మలిశెట్టి వెంకటరమణ పోటీలో నిలబడితేనే గెలిచేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. లేనిపక్షంలో 2019 ఎన్నికల ఫలితాలే మరోసారి రుజువు అవుతాయన్నారు. ఇటువంటి తరుణంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల మద్దతు ఉన్నటువంటి మలిశెట్టి వెంకటరమణకే టికెట్ ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.